నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
గురువారం | డిసెంబర్14,2023 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ - రాజాపేట



మండలంలోని బేగంపేట గ్రామంలో ఇటీవల మరణించిన పులి వీరంజనేయులు కుటుంబానికి బుధవారం జెల్ల పరమేష్ యువసేన తరపున రూ.5వేల విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు గణేష్, కనకయ్యప్రసాద్, నగేష్, సందీప్, కమలకర్ నాగరాజు, గణేష్ యూసుఫ్ ,ప్రభాకర్, ముత్యాలు, కళ్యాణ్ మనోహర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్





భువనగిరి మండలంలోని చందుపట్ల బ్యాంకు పరిధిలోని బండ సామారం గ్రామానికి చెందిన సురుపంగా రవి అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం చందుపట్ల బ్యాంకు తరపున రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని బ్యాంకు చైర్మెన్ ఎలిమినేటి మల్లారెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బూరుగు సౌజన్య లక్ష్మారెడ్డి, నల్ల లక్ష్మి, పెద్దింటి మల్లారెడ్డి, బ్యాంకు సీఈవో దంతూరి నరసింహ, నల్ల మాస రాములు, ముసుకు నవీన్ కుమార్ రెడ్డి సభ్యులు , రైతులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో... భూములు మాయం



- అధికారుల మాయాజాలం.... కబ్జాదారుల బాగోతం
- ఖాస్ర రికార్డులో, పహణీలో భూమి తేడాలు
- కబ్జాదారుల కోసం ఏకంగా రికార్డులు మార్పు
- అవినీతికి నిలయమైన తహసీల్దార్ కార్యాలయం





మిర్యాలగూడలో భూమి పెరిగింది. ఉన్న భూమి కంటే అదనంగా భూమి పెరిగింది... ఏంటి ఆశ్చర్యంగా ఉందా ..ఇది ముమ్మాటికి నిజం. ఎక్కడైనా ప్రాణం ఉన్న జీవులు పెరుగుతాయి. కాని ఇదేంటి విడ్డూరంగా భూమిపెరిగిందని అనిపించవచ్చు... కాని ఇది నిజం... సినిమాలో మాదిరిగా ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా చేసే కనికట్టు అనుకుంటున్నారా కాదు ఇది నిజం. నిజంగానే భూమి పెరిగింది... మీకు ఇంకా అనుమానాలు ఉన్నాయా అయితే ఒక్కసారి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయానికి రండి... అక్కడ అధికారులను సంప్రదించండి... వారికి కావాల్సిన ముడుపులు చెల్లించండి. ఇంకేముంది ఉన్న భూమి కంటే ఎక్కువ భూమిని మీకు సృష్టించి ఇస్తారు.





నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలో తహసీల్దార్ కార్యాలయంలో భూముల మాయాజాలం జరుగుతోంది. కబ్జాదారుల కోసం ఏకంగా రికార్డులు మార్పు చేసి అవినీతికి పాల్పడుతున్నారు. ఉదాహరణకు 'మీకు ఒక సర్వే నెంబర్‌లో 10 గుంటల భూమి ఉందనుకోండి... మీరు సదరు తహసీల్దార్ కార్యాలయ అధికారులను సంప్రదిస్తే వారు ఆ సర్వే నెంబర్‌లో ఉన్న భూమి కంటే అదనంగా భూమిని రికార్డులో చూపిస్తారు. ఇంకేముంది దాని ప్రకారం మీకు పట్టా పుస్తకాలు వస్తాయి. రికార్డుల్లో నమోదు అవుతాయి. మీరు యథేచ్ఛగా కబ్జాలకు వెళ్లొచ్చు. బ్యాంకులకు వెళ్లి రుణాలను సైతం పొందవచ్చు'. ఇదంతా మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయానికి మాత్రమే సాధ్యం. ఇంకెందుకు ఆలస్యం త్వరపడండి.

అసలు భూ విస్తీర్ణం ఎలా పెరుగుతుంది. సర్వే నెంబర్ 5లో 10-16 గుంటల భూమి ఉంది. ఇది 1958 నుంచి 1998 వకు రికార్డులో ఇది పొందుపరిరచబడి ఉంది. కాని 1999 నాటి నుంచి ఈ భూమి అమాంతం పెరిగి 14- 32 గుంటలకు మారింది. ఇది ఎలా సాధ్యం ఉండబడిన భూమి చేతులు మారుతుంది, హద్దులు మారుతాయి కాని ఏకంగా సర్వే నెంబర్‌లో ఉన్న భూమి ఎలా పెరుగుతుందనేది అర్థంకాని ప్రశ్నగా మారింది. బంచరాయిగా ఉన్న భూమి 2005-06 పహాణీ రికార్డులో సర్కారు భూమిగా ఎలా మారింది. అమెండ్‌మెంట్ రిజిస్టర్ 1999లో ఒక స్వతంత్ర సమరయోధుడి పేరు మీద 6.05గుంటల భూమి ఉండగా అది 2005-06 నాటి వరకు రికార్డులో సమోదు కాకపోవడం అధికారులకే తెలియాలి. 2005-06 నాటి నుంచి రికార్డు మొత్తం 5వ సర్వే నెంబర్‌లో చేతి రాత మార్పు కలిగి ఉండడం పట్ల పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా 2005-06లో సరికొండ రామచందర్‌రాజుకు అమెండ్‌మెంట్ రిజిస్టర్‌లో 6.05 గుంటల భూమిగా నమోదు చేయగా పహాణీలో సర్కారు భూమిని కొట్టివేసి 5-21 గుంటలు మాత్రమే నమోదు ఎలా చేశారు. అమెండ్‌మెంట్‌కు, 1999 పహాణీకి, 2005 పహాణీలలో చేర్పులు తప్పుగా నమోదు కావడంలో ఉన్న అధికారుల చేతివాటం ఏంటో తెలియాలి. దాంతోపాటు పహాణీ సీరియల్ నెంబర్లు సైతం లేకుండా భూవిస్తీర్ణంను ఏ విధంగా నమోదు చేశారో తెలియాలి.

1995-98 పహాణీలో సర్వే నెంబర్ 5/8లో గుడిపాటి సాయమ్మ. 5/1లో కొండ లింగమ్మ. 5/8లో చల్లా మట్టయ్య. క/10లో గొంగలి సాయన్న పేర్లు ఉండగా 2005-08 పహాణీలో 5/8 బొడ్డు పద్మ, 5/8లో బొడ్డు పద్మ 5/లో బొడ్డు సావిత్రమ్మ. (లో చల్లా యర్రయ్య 5/10లో బొడ్డు వెంకటమ్మ పేర్లు నమోదు ఏ పద్ధతిలో చేశారో అధికారులకే తెలియాలి. అదేవిధంగా 1995-96 పహాణీలో సర్వే నెంబర్ 5లో పది విభాగాలు ఉంటే 2005-06లో 18 విభాగాలు వచ్చాయి. మతలబు ఎక్కడ జరిగిందో తెలియాలి. అడిగేవారు లేరని ఉన్న భూమిని అధికారులు ఇష్టమొచ్చినట్లు తాయిలాలు తీసుకోని రికార్డులను మార్పు చేసినట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వంలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ఆ భూమిని కబ్జా చేసి దర్జాగా అమ్ముకుంటున్నట్లు సమాచారం ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదు. పైగా ఆ అక్రమార్కులకు వత్తాసు పలికిన దాఖలాలు ఉన్నాయి. దీంతో అక్రమార్కుల ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోయాయి. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు మిర్యాలగూడలోని ప్రభుత్వ భూములను సర్వే చేసి భూకబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడి పేదలకు అందించి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

విచారించి చర్యలు తీసుకుంటాం
ఆర్డీవో చెన్నయ్య

పట్టణ శివారులోని సర్వేనెంబర్ ఐదులో ప్రభుత్వ భూమి కబ్జాయినట్లు మా దృష్టికి వచ్చింది. రికార్డులన్నీ తెప్పించుకొని సమగ్రంగా పరిశీలిస్తున్నాం. రికార్డులో అనధికారికంగా పేర్లు ఎలా వచ్చిందో...అనే దానిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నాం. కబ్జాకోరులు ఎవరైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూమిని కాపాడుతాం.

రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

- రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మెన్ అజయ్ మిస్రా



నవతెలంగాణ-భువనగిరిరూరల్

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయమని రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మెన్ అజయ్‌మిస్రా అన్నారు. బుధవారం మోటకొండూరు మండలం పిట్టలగూడెం ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులను పంపిణీచేశారు. అనంతరం గూడెం లో తిరిగి వారి జీవనవిధానం మరియు ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. 48 మందికి రగ్గులను పంపిణీచేశారు. అజయ్ మిస్రాకు కలెక్టర్ హనుమంత్ జండగే వారికి ఆహ్వానం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ కు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అప్పగించిన పనులను దిగ్విజయంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమేకాకుండా ప్రజలను చైతన్య వంతులను చేయడంలో ముందజలో ఉంచిన సభ్యులందరిని అబినందించారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మెన్‌డాక్టర్ లక్ష్మీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ జిల్లా లో ఇప్పటివరకు 16 క్యాంపు లను పూర్తి చేశామని తెలిపారు. డివిజన్ చైర్మెన్ సిద్ది వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి జిల్లా లోఇప్పటివరకు నిర్వహించిన క్యాపులకు సహకరించిన డాక్టర్ విజయ్ ,వైరి వైద్య బృందం కు ,రెడ్ క్రాస్ సభ్యుల కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సిఈఓ మదన్ మోహన్ మాట్లాడుతూ యాదాద్రి జిల్లా అభివృద్ధి కి రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ లత ,దిడ్డి బాలాజీ, అంజయ్య ,జంపాల అంజయ్య ,శ్రీనివాస్, హమీద్, ఉపేధర. ,స్పందన ,రేణుకా , మోత్కూరు రెడ్ క్రాస్.చైర్మన్ ఓ. సత్యనాద్ ,సెక్రటరీ మంగేష్ ,ముప్పవెంకట్.రెడ్డి ,అనిల్ ,బాలంల మధు పాల్గొన్నారు.

కాల్వపనులను పరిశీలించిన కసిరెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



పునాది గాని కాలువ ఆయకట్టు కింద రైతులకు సకాలంలో నీరు అందించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం నుండి ముడు రోజుల పాటు తన సొంత నిధులతో కాలువల పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును తొలగింపు పనులను బుధవారం జిల్లా మాజీ జెడ్పీచైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులతో నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పనులు పూర్తి చేసి రైతులకు సకాలంలో నీరు అంధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు ఫోట్బోళ్ళ శ్యామ్ గౌడ్, గడ్డం బాలకృష్ణ గౌడ్, ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, చెరుకు అచ్చేయ్య గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, సంధిగారి బసవయ్య, బండారి ఆగమయ్య గౌడ్, గండు బసవయ్య యాదవ్, సంజీవరెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుంభంకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 15న నిర్వహించనున్న పట్టణంలోని స్థానిక చెరువు కట్ట వద్ద గల ఉజలే షా దర్గా గంధం ఊరేగింపునకు రావాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి బుధవారం కమిటీ సభ్యులు ఆహ్వానకార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు ఎండీ జియా ఉద్దీన్. ఉసామోద్దీన్, సిరాజ్ ఉద్దీన్, సుజాద్దీన్.,శామ్స్ ఉద్దీన్, సమీర్, ఇంతియాజ్, ఆమెర్ పాల్గొన్నారు.





ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఈనెల 20న రాష్ట్రపతి పర్యటన లో భాగంగా పోచంపల్లి బాలాజీ ఫంక్షన్ హాల్ స్థల పరిశీలన ఏర్పాట్లను బుధవారం చౌటుప్పల్ ఆర్డీఓ జగన్నాథం పరిశీలించారు. ఈ సందర్భంగా బాలాజీ ఫంక్షన్ హాల్ తోపాటు రంజిత్ యూనిట్ లోని ఏర్పాట్లతోపాటు హెలికాప్టర్ కోసం స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట అడిషనల్ డీసీపీ రవికుమార్, చేనేత జోలి శాఖఏడి విద్యాసాగర్, ఆర్ అండ్ బి ఈఈ శంకరయ్య ,ఎమ్మార్వో వీరాభాయ్, ఆర్ ఐ వెంకటరెడ్డి, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రాజేష్ తదితరులు ఉన్నారు.



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సీపీఆర్ఓ అయోధ్య రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ముఖ్యమంత్రి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా (సీపీఆర్ఓ) నియమితులైన యాదాద్రి జిల్లా తుర్కపల్లి చెందిన బి. అయోధ్య రెడ్డి బుధవారం హైదరాబాద్ లో సీఎం ఎనుముల. రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి సీఎం కార్యాలయంలో సీపీఆర్ఓగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సీపీఆర్ఓగా అయోధ్య రెడ్డి నియామకంతో యాదాద్రి భువనగిరి జిల్లా పేరు మరో మారు రాష్ట్రవ్యాప్తంగా మార్మోగింది.పలువురు పోరెడ్డి అయోధ్య రెడ్డికి శు భాకాంక్షలు తెలియజేశారు.

ఆర్ అండ్ ఆర్ పనులు వేగంగా పూర్తి చేయాలి

- పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆర్ అండ్ ఆర్ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మిషన్ భగీరథ,విద్యుత్ శాఖ, గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్ తదితర శాఖల వారీగా నిర్వహిస్తున్న పనులను సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా ఎక్కడ నుండి నీటి సరఫరా జరుగుతుంది, ఎటువంటి సమస్యలు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నీరు సరఫరా చేసే సోర్స్,గ్రామం లో ఓహెచ్ఎస్ఆర్ కు సరఫరా, 595 ఫ్లోరైడ్ ప్రభావిత ఆవాస ప్రాంతాలతో సహా, ఎన్ని ఆవాస ప్రాంతాలకు శుద్ధి చేసిన నీటి సరఫరా చేస్తున్నారు.ఎంత పరిమాణంలో ఎన్ని రోజులు నీటి సరఫరా జరుగుతోంది. పూర్తి వివరాలు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ ద్వారా నివేదిక సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారి ని ఆదేశించారు. నీటి సరఫరా లో విద్యుత్ శాఖ సంబందించి ఎటువంటి సమస్య ఉన్నా అదనపు ట్రాన్స్ఫార్మర్ లేదా సాంకేతిక సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించాలని ఎస్పిడిసిఎల్ఎస్ఈ ని ఆదేశించారు. జిల్లాలో విద్యుత్ ఉత్పత్తి వినియోగం, డిమాండ్,వ్యవసాయ కనెక్షన్‌లు, విద్యుత్ సరఫరా విషయాలపై ఎస్పిడిసిఎల్ఎస్ఈ వివరించారు. గృహ నిర్మాణం డబుల్ బెడ్ నిర్మాణం ల ప్రగతి పై గృహ నిర్మాణ పిడి.వివరించారు. ఇంకా మౌలిక వసతులు కల్పించని చోట మౌలిక వసతులు కల్పించాలని కోరారు.మున్సిపాలిటీలు, పంచాయతీలు విద్యుత్ బకాయిలు ఉంటే చెల్లించాలని సూచించారు. కిష్ట రాయిన్‌పల్లి రిజర్వాయర్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇరిగేషన్, పిఆర్ అధికారులను ఆదేశించారు.పంచాయతీ ఎన్నికల కోసం చేయవలసిన ఏర్పాట్లు కు అన్ని చర్యలు తీసుకోవాలని,పంచాయతీ ఎన్నికల సన్నద్ధం పై జడ్పిసి ఈఓ, డిపిఓ వివరించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, జడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ విష్ణు వర్ధన్ రెడ్డి,పబ్లిక్ హెల్త్ ఎస్ఈ,మున్సిపల్ కమిషనర్ నల్గొండ ఇంచార్జీ కందు కూరి వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఎస్ ఈడి. వెంకటేశ్వర్లు, ఎస్పిడిసిఎల్ఎస్ ఈ చంద్రమోహన్, గృహ నిర్మాణ పిడి.రాజ్ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్ఈ.తిరుపతయ్య, ఈఈ.లు, డిఈ.లుజిల్లా అధికారులు పాల్గొన్నారు.

లక్కారం ఫీడర్ కాలువను కాపాడాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం ఫీడల్ కాలువను కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ కైన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్ బుధవారం తహసిల్దార్ హరికృష్ణకు,ఆర్డిఓ, డివిజన్ ఇరిగేషన్ డిఈ,ఏఈలకు వినతి పత్రాలు అందజేశారు.దండు మల్కాపురం గ్రామంలోని తెప్పల చెరువు నుండి ల క్కారం వరకు వరద కాలువ నిర్మాణంను లక్కారం ఫీడల్ కెనాల్ పేరుతో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడే ఏర్పాటు చేశారు.మల్కాపురం చెరువు క్రింది భాగం జాతీయ రహదారి ఆనుకోని ఉన్న చెరుకూరి గ్రూప్ వారు ప్రస్తుతం ఉన్న కాలువను పూడ్చివేసి జాతీయ రహదారి పక్కనే ఉన్న రోడ్డును కాలువగా మార్చుతున్నారని రైతులు తెలిపారు..జాతీయ రహదారి విస్తరణలో కాలువను పూడ్చివేసే ప్రమాదం ఉంటుంది.వర్షాలు పడినప్పు డు లక్కారం ఫీడల్ కెనాల్ ద్వారా లక్కారం,చౌటు ప్పల్ చెరువులోకి నీళ్లు చేరుతాయి.గతంలో పాత కాలువ ఎట్లా ఉంటుందో ఆపద్ధతిలోనే లక్కారం ఫీడర్ కెనాల్ ఉండాలని చెరుకూరి గ్రూపు వారు కాలువను పూడ్చి వేయకుండా చర్యలు తీసుకోవా లని వినతి పత్రం అందజేసిన వారిలో లక్కారం మాజీ సర్పంచ్ పాశం సంజీవ్ బాబు,పాశం రఘుపతి, శ్రీశైలం యాదవ్ గ్రామస్తులు ఉన్నారు.

2
నవతెలంగాణ
సూర్యాపేట
గురువారం | డిసెంబర్ 14. 2023 | www.navatelangana.com

సోనియా, రాహుల్‌గాంధీలను కలిసిన ఉత్తమ్ పద్మావతి దంపతులు

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ,హుజూర్‌నగర్‌లలో భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యేలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి దంపతులు బుధవారం ఢిల్లీలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ఆశీస్సులు తమకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. కేంద్రంలోనూ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

కేసీఆర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కేసీఆర్ త్వరతిగతిన కోలుకోవాలని ఆయన ఆకాక్షించారు. ఆయన వెంట మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఉన్నారు.



గ్యాస్ సిలిండర్ కేవైసీకి చివరి తేది లేదు

- **వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు**
- **అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

గ్యాస్ సిలిండర్ కేవైసి నమోదుకు చివరి తేది అంటూ లేదని, అపోహలను ప్రజలు నమ్మొద్దని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. బుదవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో ఆయిల్‌కంపెనీ ఏజెన్సీల నిర్వహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కేవైసీ పేరుతో అపోహలు సృష్టించి, వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవన్నారు. కేవైసీ నమోదు ప్రతి రెండేళ్లకు ఒక సారి జరిగే సాధరణ ప్రక్రియ అని, ఈ విషయాన్ని ఏజెన్సిలు వినియోగదారులకు తెలుపాలన్నారు. కేవైసి నమోదు సమయంలో సురక్ష పైపులను బలవంతంగా అంటగట్టవద్దని, అవసరం ఉన్న వారు పైపులను కొనుగోలు చేసుకొవచ్చున్నారు.రూ. 500 సిలిండర్ సరఫరాపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదని, కేవైసీ నమోదుకు ఈ పథకానికి సంబంధం లేదని ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ మోహన్‌బాబు, సివిల్ సప్లయ్ అధికారులు, గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.



'తపాలా ఉద్యోగులపై నిర్లక్ష్యం తగదు'

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్ర ప్రభుత్వానికి గ్రామీణ డాక్ సేవాక్స్ జీడీఎస్ పట్ల నిర్లక్ష్యం తగదని ఆలిండియా గ్రామీణ బ్యాంక్ యూనియన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి నాగరాజు అన్నారు. బుధవారం దేశవ్యాప్త పిలుపులో భాగం పట్టణంలో గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మెబాట పట్టారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు శ్రీకాంత్ మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ చేసిన 11 సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.8 గంటల పనితో పాటు పెన్షన్ ప్రయోజనాలు అమలు చేయాలని కోరారు.ఫెయిడ్‌లీవ్‌కు180 రోజులు వరకు దాచుకొని నగదుగా మార్చుకొనే సౌకర్యం కల్పించాలన్నారు.టార్గెట్ రూపంలో జీడీఎస్ ఉద్యోగులపై అన్ని రకాల వేధింపులు ఆపివేయాలని డిమాండ్ చేశారు.కమీషన్ పద్ధతి రద్దు చేసి జీడీఎస్‌లు చేసే ప్రతి పనిని వర్క్‌లోడ్‌కి తీసుకోవాలని కోరారు.తమ డిమాండ్లు అమలు చేసే వరకు సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐజీడీఎస్‌యూ,ఎన్ఎఫ్‌పీఈ,ఎఫ్ఎన్‌పీఓ యూనియన్ నాయకులు నాగరాజు, శ్రీకాంత్, పుల్లయ్య, మల్లయ్య, దివ్య, శ్రీను,సైదులు,మగత, గోపి, నజీర్, వెంకట్, గుడిబండ, మునగాల, కోదాడ, మేళ్లచెర్వు,గరిడేపల్లి, నడిగూడెం,హుజూర్‌నగర్ జీడీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



కోదాడలో..



నూతనకల్‌లో..

నూతనకల్: కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను వెంటనే మళ్లీ చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెబాటలో భాగంగా బుధవారం మండలకేంద్రంలోని తపాలా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాలా ఉద్యోగులు వెంటనే 8 గంటల పనిని కల్పించి సివిల్ సర్వెంట్ చేయాలని డిమాండ్ చేశారు.సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు 12,24,36 సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని జీడీఎస్‌లకు వెంటనే వైద్య సదుపాయం కల్పించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ గ్రాట్యుటీ రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలు తపాలా సిబ్బంది సోమేశ్వరరావు,భాస్కర్,నవీన్, ప్రియాంక,దివ్య,నాగరాజు, సతీష్, నసీరుద్దీన్, నాగు,పవన్ తదితరులు పాల్గొన్నారు.

'గ్రామాలన్నింటికీ బస్ సర్వీసులు విస్తరించాలి'

నవతెలంగాణ-మోతె

కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని,ఆరోగ్యశ్రీ పరిమితి రు.10లక్షలకు పెంచిందని,ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీల్లో భాగంగా రెండు వాగ్దానాలను వెంటనే అమలు చేయడం హర్షనీయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కానీ రాష్ట్రంలో సుమారు నాలుగువేల గ్రామాలకు నేటికీ ఆర్టీసీ బస్సు సౌకర్యం లేనందువల్ల గ్రామీణ నిరుపేద మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకునే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పల్లెవెలుగు, ప్యాసింజర్ బస్సులు, ఎక్స్‌ప్రెస్‌బస్సులకు మాత్రమే పరిమితం చేయడంతో దూరప్రయాణం చేసే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పరిమితంగానే అందుబాటులో ఉంటుందన్నారు. అందువల్ల ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని ప్రతి గ్రామానికీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఆరోగ్యశ్రీ పథకం పేదలకు ఉపయోగమైనప్పటికీ, ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

గురువేందర్‌గౌడ్‌కు నివాళులు

నవతెలంగాణ-చివ్వెంల

అక్కలదేవిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన మండవ దుర్గయ్య బౌతిక దేహనికి బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు,వైస్ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ పుట్ట గురువేందర్‌గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుట్ట వెంకటేశ్వర్లు,గుగులోత్ అనిల్‌నాయక్, ఎర్రుల నగేష్ పాల్గొన్నారు.



'ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-పాలకవీడు

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనయ్య కోరారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. విద్యారంగానికి బడ్జెట్‌లో అధికనిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు క్లియర్ చేయాలని, పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలకు ఉచిత విద్యుత్ అందించి బకాయిలను రద్దు చేయాలని, సి.పి.ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ప్రతి పాఠశాలకు పారిశుధ్య కార్మికులనునియమించాలని, పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్నం భోజనం బిల్లులు కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి వీరయ్య, ఉపాధ్యక్షులు, రామానుజం, రమాదేవి, కోశాధికారి, వరప్రసాద్, సీనియర్ నాయకులు,సైదులు, వెంకటేశ్వరరావు ఉపేందర్, నవీన్, నాగార్జున పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

అభ్యుదయ యువజన సమైక్య యూత్ సభ్యులు రేగుల యాదగిరి తండ్రి రేగుల కొండయ్య కొన్ని రోజుల కింద మృతి చెందాడు.ఆ నిరుపేద కుటుంబానికి అభ్యుదయ యువజన సమైక్య యూత్ ఆధ్వర్యంలో రూ.16 వేల ఆర్థికసాయం అందజేసి దాతృత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రేగుల మహేందర్,కాకర్ల రమేష్, దయాయాదవ్, చెరుకు యాక స్వామి,దోర్నాల కృష్ణ,బేతుప్రవీణ్,నక్క నాగరాజు, కారుపోతుల సంతోష్ కుమార్,నక్కమహేష్,యామగానిసురేష్,ఇట్టబోయిన నాగరాజు పాల్గొన్నారు



రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో ఉన్న చింతలబజారు చెందిన నారం శెట్టి అంజి (42) మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. తాను పనిచేస్తున్న మస్తాన్ వద్ద ద్విచక్ర వాహనం అడుక్కొని మేళ్లచెర్వుకు వెళ్తుండగా మార్గమధ్యంలో సింగారం గ్రామం వద్ద బైకు అదుపుతప్పి ఫెన్సింగ్‌స్తంభానికి గుద్దుకోవడంతో అక్కడికక్కడే మరణించారు. పొలం యజమాని మృతుని కుటుంబ సభ్యులకు తెలియజేశారు మృతునికి భార్య ఇద్దరు, కుమారులు ఉన్నారు.భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



వికలాంగులకు క్రీడాపోటీలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళ, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి జ్యోతిపద్మ అధ్యక్షతన వికలాంగులకు క్రీడాపోటీలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు సామాజికంగా, శారీరకంగా, కుటుంబపరంగా వివక్షకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. క్రీడల ద్వారా వికలాంగులలో మానసికోల్లాసం,మనోధైర్యం కలుగుతుందన్నారు.అనంతరం జెండాఊపి క్రీడాపోటీలను ప్రారంభించారు. క్యారం బోర్డ్, చెస్, పరుగుపందెం,షార్ట్ పుట్, జావలిన్‌త్రో, కబడ్డీలో వికలాంగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడాపోటీలలో గెలుపొందిన వారికి డిసెంబర్ 15న శుక్రవారం జిల్లాస్థాయి అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ప్రదానం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వికలాంగ సంఘాల అధ్యక్షులు, నాయకులు, సీడీపీఓలు,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



'గర్భిణులు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి'

నవతెలంగాణ-నూతనకల్

అంగన్వాడీకేంద్రాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజరు మంజులత కోరారు.బుధవారం మండలపరిధిలోని చిల్పకుంట్ల అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, అంగన్వాడీలు,ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు సలహాలను పాటిస్తూ మంచి పౌష్టికాహారం తీసుకుంటూ బిడ్డ క్షేమం కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బండపల్లి అన్నపూర్ణ,బత్తుల రేణుక, ఏఎన్ఎంలు ఝాన్సీ, ఆయాలు సోమలక్ష్మీ, వెంకటమల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.





తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

నవతెలంగాణ-చిలుకూరు

తండ్రికి తలకొరివి పెట్టిన కూతుర్ని చూసిన పలువురికి కంట తడిఆపుకోలేకపోయారు.బుధవారం బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..చిలుకూరు మండలకేంద్రానికి చెందిన కోడారు శ్రీనివాసరావు (41) అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్‌తో మృతి చెందడంతో తనకు ఉన్న ఒక్క కూతురు మౌనిక హిందూ సంప్రదాయ ప్రకారం గ్రామానికి చెందిన పెద్దలు దహన సంస్కారాలు చేయడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

ఈ యాసంగి సీజన్‌లో రైతులు రైతుబంధు పథకం కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మునగాల వ్యవసాయ విస్తరణాధికారి ఉప్పయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునగాల రెవెన్యూ పరధిలోని రైతులు ఇంకా కొంత మంది రైతు బంధుకోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు ఇవ్వని రైతులు దరఖాస్తుఫారంతో పాటు ఆధార్‌కారుడ,పట్టాదారు పాస్‌పుస్తకం,బ్యాంకు అకౌంట్ జీరాక్స్‌తో మునగాల రైతు వేదిక కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.ఈ నెల15 వరకు మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు.వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పొలంబాట పట్టిన పినాకిల్ విద్యార్థులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాల 7వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు.భూమిని సర్వేయర్లు రేఖాగణితం, త్రికోణమితి వాటిని ఆధారంగా తీసుకుని సర్వే చేస్తారు.విద్యార్థులందరూ కూడా భూమి కొలతలు తరగతి గది పాఠ్యాంశాలను క్షేత్రస్థాయి అనుభవం ద్వారా నేర్చుకోవడానికి ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ చైర్మెన్ మదార్ మాట్లాడారు. దూరాలు, కోణాలు, ఎత్తులు మొదలగు వాటిని తెలుసుకున్నారు.విద్యార్థులలో పఠనాసక్తితో పాటు స్వీయ అనుభవ జ్ఞానాన్ని పెంపొందించడానికి ఈ పర్యటనలు కృషి చేస్తాయన్నారు. క్షేత్ర స్థాయి పర్యటన మంచి అనుభూతి తద్వారా క్షేత్ర స్థాయి లో ఉత్పన్నమయ్యే భూమి సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చని, గణితం జీవితంలో ఒక భాగమని, పినాకిల్ భూమిబడి - నూతన ఒరవడి అనే నినాదంతో క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళామన్నారు. తద్వారా విద్యార్థులలో దాగున్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ క్షేత్ర పర్యటనలు అవసరమని, జ్ఞానం పెంపొందడం అంటే కేవలం తరగతి గదిలో బోధించడం,వినడం మాత్రమే కాదన్నారు.అనుభవ పూర్వక అధ్యయనం అవసరమన్నారు.





తండా భూమిని ఆక్రమించుకున్న ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

టీక్యానాయక్‌తండా ప్రజలకు సంబంధించిన భూమిని కబ్జా చేసుకొని ఫెన్సింగ్ వేసుకున్న ప్రభుత్వ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని తండా వాసులు ఆరోపిస్తున్నారు.బుధవారం మండలపరిధిలోని ఆ తండాలో ధరావత్ మల్సూర్, ధరావత్ నాగు,బీక్యా మాట్లాడారు.తండాప్రజల అవసరాల కోసం పూర్వం నుంచి ఉన్న భూమిని తండాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి ఆ భూమిని కబ్జా చేసుకొన్నాడని తెలిపారు. గతంలో అదే ఉద్యోగి తండాకు చెందిన ఓ కుటుంబానికి చెందిన భూమిని దౌర్జన్యంగా ఆక్రమించు కొన్నాడని ఆరోపించారు. ఆ ఉద్యోగి సొంత మండలంలో ఉద్యోగం చేసుకుంటూ అమాయక ప్రజల భూములను ఆక్రమించుకుంటున్నాడని, అధికారులు తండాలో పూర్తి విచారణ చేసి ప్రభుత్వ ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకొని భూ కబ్జాలకు పాల్పడుతున్న ఆ అధికారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో హరి, బానోత్ లింబా, ధరావత్ గోల్య తదితరులు పాల్గొన్నారు.

పొలిపాడ్యమి ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

కార్తీక మాసం చివరి రోజైనా పొలి పాడ్యమి రోజున స్థానిక శివాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు, పదో వార్డు కౌన్సిలర్ నూకల సుగుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రాచకొండ రామకోటేశ్వరరావు దంపతులు పట్టణ అధ్యక్షులు,కౌన్సిలర్లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయపూజారి శివయశాస్త్రి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

పద్మశాలిసేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోదాడరూరల్

పద్మశాలి సేవాసంఘం పట్టణ నూతనకమిటీని ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అప్పం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన వారిలో అధ్యక్షులుగా గోలినాగరాజు, సెక్రెటరీగా పిండిప్రోలు శ్రీనివాస్, కోశాధికారిగా చిట్టిప్రోలు గిరి ప్రసాద్‌లతో పాటు మహిళా అధ్యక్షురాలిగా కొంగర మాధవి, సెక్రెటరీగా చిట్టిప్రోలు లక్ష్మీకాంతం, కోశాధికారిగా నక్క ఉమాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు పట్టణంలో పద్మశాలి కులస్తుల భవన నిర్మాణంతో పాటు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సంగిశెట్టిగోపాల్, నియోజకవర్గఅధ్యక్షులు కొంగరనర్సింహారావు, మండల అధ్యక్షులు నక్కచంద్రం తదితరులు పాల్గొన్నారు.



మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-తుంగతుర్తి

తమతో పాటు పదవ తరగతి చదివి ఉద్యోగం చేస్తూ ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన తమ తోటి మిత్రుడు వెంకన్న కుటుంబానికి ఆర్థికసాయం మిత్రులు ఉపాధ్యాయులు కలిసి బుధవారం అందజేశారు.మండలపరిధిలోని దేవునిగుట్టతండాకు చెందిన 2000-2001 విద్యా సంవత్సరంలో స్థానిక శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాలలో చదివాడు. ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన విషయం తెలుసుకున్న తోటి మిత్రులు కుటుంబాన్ని పరామర్శించి రూ.50వేలు మిత్రుడి భార్య తారాబాయికి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొహమ్మద్ నసీరుద్దీన్,తాళ్లపల్లి సోమన్న, కోట వెంకటగోపాల్, మల్లయ్య,స్నేహితులు వగలగానే మల్లేశ్, గుండడనే సుధాకర్, గుగులోతు ఈరోజీ.వెలుగు, సైదులు. తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యం

నవతెలంగాణ-భువనగిరి



అశ్విని మెటర్నిటీ హాస్పిటల్ శ్రీకర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక హాస్పిటల్లో డాక్టర్ రాధాకృష్ణమూర్తి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ పంగ రెక్క స్వామి ,మెడికల్ షాప్ రాజు,హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గీతా కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-వలిగొండరూరల్



తాటిచెట్టుపై నుండి గీతకార్మికుడు జారీపడడంతో తీవ్రగాయాలైన సంఘటన బుధవారం మండలంలోని గోపరాజు పల్లిలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. గోపరాజుపల్లికి చెందిన గీతా కార్మికుడు పాలకుర్ల ఆనంద్ రోజు మాదిరిగా బుధవారం ఉదయం కళ్లు తీయడానికి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి.వెంటనే అతనిని వైద్యం నిమిత్తం 108 లో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

స్థానిక సంస్థల, పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయాలి

మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్



రానున్న స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ కోరారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోని చీకోటి విజయలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్ అధ్యక్షతన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ ఓటమికి గల కారణాలు వివరించారు. మండలాలవారిగా సమీక్ష సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. బీజేపీకి ప్రజలు మద్దతుగా ఉన్నప్పటికీ అనుకూలంగా మార్చుకోలేకపోయామన్నారు. ఈ సమావేశంలో నాయకులు దోనూరి వీరారెడ్డి, ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, రమణగోని శంకర్, బందారపు లింగస్వామి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, బాతరాజు సత్యం, కోమటి వీరేశం, సూరేపల్లి శివాజీ, ఏసురెడ్డి రాజశేఖర్‌రెడ్డి, విజయభాస్కర్, ఉడుగు వెంకటేశ్‌గౌడ్, బోయ సంజీవ, కంది లక్ష్మారెడ్డి, బత్తుల జంగయ్యగౌడ్, మన్నె ప్రతాప్‌రెడ్డి, ఉడుగు యాదయ్యగౌడ్, ఆలె చిరంజీవి, మునగాల రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వల్ల ఉపాధిని కోల్పోయి రోడ్డున పడిన ఆటో డ్రైవర్ లను ఆదుకోవాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు లో ఆటో డ్రైవర్ లు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఆలేరు పెద్ద వాగు నుండి బస్ స్టాండ్,రైల్వే స్టేషన్,రైల్వే గేట్ మీదుగా,స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. బస్టాండ్ చౌరస్తా ఆవరణలో గంట పాటు ఆటో డ్రైవర్ లు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం నిరసన ప్రదర్శన నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఆటో వృత్తిని నమ్ముకొని తమ కుటుంబాలను పోషించుకుంటున్న ఆటో డ్రైవర్ లు ,ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తో పెనం మీద నుండి, పొయిలో పడ్డచందంగా మారిందన్నారు. ఆటో డ్రైవర్ లకు ప్రమాద భీమా 25 లక్షలకు తగ్గకుండా జీ ఓ ను విడుదల చేయాలని,అలాగే భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణం మూలంగా, ఆగమవుతున్న ఆటో డ్రైవర్ లకు నెలకు ఆరు వేల రూపాయల జీవన భృతి కింద చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు దండు ఐలయ్య,పంజాల మహేందర్, గడ్డమీది వెంకటేష్, బేతి వెంకటేష్,మిట్టపల్లి పాండు,కళ్లెం రాజు, తమ్మడి రమేష్, ఐలి శ్రీను, ఉఛంతల మల్లేష్,దాసరి మల్లేష్, నీరటి రాన్నర్సయ్య,కళ్లెం నర్సింలు,గోవిందు బిక్ష పతి, ఐలి వెంకటేష్,దూపటి బాలస్వామి, నారం సిద్దులు,పప్పుల రాజు, ఆయా యూనియన్ లు, ప్రజా సంఘాల నాయకులు కేమిడి ఉప్పలయ్య,పద్మ సుదర్శన్,మొరిగాడి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవానికీ కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తాం

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. పురపాలక సంఘం బహదూర్ పేటలో మంగళవారం రాత్రి బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా గెటుగెదర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి కార్పొరేట్ వైద్యం అందించేందుకోసం రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి 10 లక్షల రూపాయలు వెచ్చిస్తుందన్నారు. ఏ ఒక్క పేదవాడికి ఆరోగ్యపరంగా ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం 1760 రకాల జబ్బుల కి ఆరోగ్యశ్రీ కార్డు మీద వైద్యం అందిస్తుంది అన్నారు. సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరికి ఆరోగ్యం కాపాడుకునే బాధ్యత ఉందని గుర్తు చేశారు. మహిళలకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తల్లిగారింటికి, అత్తగారింటికి, బిడ్డనిచ్చిన కాడికి, పుణ్యక్షేత్రాలకు , వ్యక్తిగత పనులపై, రాష్ట్రంలో ఎక్కడినుండి ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిందన్నారు. బహదూర్ పేటను నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు ఆకారం మోహన్ రావు, కుల నరసింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుళ్ల సిద్దులు, వట్టిపెల్లి సిద్ది మల్లయ్య , కర్రె అజయ్, సంగి మైసయ్య, పల్లె శ్రీనివాసు పాల్గొన్నారు.

6 గ్యారంటీలను హామీలు అమలు పరచాలి

పీఏసీఎస్ చైర్మెన్ నోముల పరమేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పాత పద్ధతుల్లోనే రైతుబంధు ఇస్తున్నారని వారు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఎకరానికి రూ.15వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలుకు రూ. 500 బోనస్ ఇవ్వాలన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షలు వెంటనే చేయాలన్నారు. దానికి సంబంధించిన నిధులు విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మహేందర్ నాయక్, డైరెక్టర్లు గుమ్మడి సురేందర్ రెడ్డి, జిట్ట లక్ష్మారెడ్డి, గడ్డం ఎల్లమ్మ బొక్క సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

'ఆరు గ్యారెంటీలు పక్కా అమలు'

నవతెలంగాణ-బొమ్మలరామారం



తెలంగాణ రాష్ట్రం రెండవ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను పక్క అమలు చేస్తారని మాజీ సింగల్ విండో చైర్మెన్ మొకు మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆశీస్సులతో ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీను సీఎం రేవంత్ రెడ్డి పక్కా అమలు చేస్తారని స్పష్టించేశారు.రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పది సంవత్సరాలు మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర తోడ్పడకుండా కుటుంబ అభివృద్ధికి పూనుకున్నారని ఆరోపించారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి పాలనలో స్వచ్ఛ వాతావరణం కలుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయడం ఖాయమన్నారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను 100 రోజుల్లో పూర్తిస్థాయిలో అమలు చేయడం ఖాయమని ధీమ వ్యక్తం చేశారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్ రావు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్దంగా ఉండాలని, కార్యకర్తలను సమయత్వం చేయాలని, జిల్లా బిజెపి అధ్యక్షులు, పీవీ శ్యామ్ సుందర్ రావు అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను సమీక్షించుకొని ,రాబోయే పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. బూతు వారిగా బాల, బాలను సరి చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, పట్టణ ప్రధానకార్యదర్శులు పులిపలుపుల. మహేష్, కటకం రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట మల్లయ్య, సముద్రాల శ్రీనివాస్ ,పస్తం ఆంజనేయులు, కళ్లెం రాజు, పత్తి రాములు తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత

నవతెలంగాణ-చౌటుప్పల్



పట్టణ మున్సిపల్ కేంద్రంలోని తాళ్లసింగారం, వలిగొండ రోడ్డు ,అంబేద్కర్ చౌరస్తాలలో రోడ్డు పూర్తిగా గుంతలుగా ఏర్పడడంతో వాహదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి.చౌటుప్పల్ మున్సి పల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు బుధవారం వెంటనే స్పందించి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు మరమ్మతులు పనులు పూర్తి పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు అధికారులకు ఆదేశించారు .ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేసుకోవాలనిచేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందు వరుసలో ఉంటుందన్నారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ ,మండల పరిధిలో పేరుకుపోయిన విద్యుత్ బిల్లులను,వినియోగదారులు సకాలంలో చెల్లించాలని మండల విద్యుత్ అధికారి మిట్ట వెంకటేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల వసూళ్లకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఏప్రిల్ మాసంలో పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కి గతంలోని విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని , సంబంధిత వినియోగదారులు 60 రూపాయల విలువైన డిడి బ్యాంకులో తీయాలని, దీంతోపాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అలర్ట్ పంపిణీ సర్టిఫికెట్ జత చేసి విద్యుత్ వినియోగదారుల కేంద్రం విద్యుత్ కార్యాలయం వద్ద అందజేయాలని కోరారు. ఒక నెలలోపు పేరు మార్పిడి జరుగుతుందని, అనంతరం వచ్చే నెల బిల్లులు, యథావిధిగా వస్తాయని తెలియజేశారు. ఉచిత విద్యుత్ పొందడానికి ఆ వినియోగదారులకు మార్గం సుగమవుతుందని సూచించారు.

ఆర్మీ సైనికునికి పూర్వ విద్యార్థుల ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 2005 -06 పదవ తరగతి బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం కొల్లూరు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించారు. కుటుంబాల నేపథ్యం, చేస్తున్న పనులు గురించి, కుటుంబ సభ్యులు ఎలా ఉన్నారని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బ్యాచ్ లోని ఇండియన్ ఆర్మీలో సైనికుడిగా భారతదేశానికి సేవలందిస్తున్న సైనికుడు గాజుల నగేష్ ను ఘనంగా పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బ్రిలియంట్ విద్యార్థికి గోల్డ్ మెడల్

నవతెలంగాణ-భువనగిరి



స్థానిక పట్టణ బ్రిలియంట్ పాఠశాలలో చదువుతున్న ఏడవ తరగతి విద్యార్థి టి.శ్రీరామ్ ఇటీవల కృష్ణాజిల్లా నందిగామలో నిర్వహించిన4వ నేషనల్ లెవెల్ కుంగ్‌ఫూ అండ్ కరాటే లో ఓపెన్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించారు. ఆ విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ నక్క. కృష్ణయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి పీ. మాధవి, రాణి, ముంతాజ్ ,అశోక్, మాధవి, రాజు,దీప,హమీద్, లక్ష్మీ ,పూజ ,భానుప్రియ ,శ్వేతా ,కరాటే మాస్టర్ జే సందీప్, శ్రీశైలం ,స్రవంతి ,సన తదితర.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీ సాయి ప్రశాంతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కృష్ణాజిల్లా నందిగామలో నాలుగవ జాతీయస్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీలలో పట్టణంలోని శ్రీ సాయి ప్రశాంతి స్కూల్ కు చెందిన విద్యార్థులు అండర్ 12 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ తో పాటుగా ప్రశంసా పత్రం పొందినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూర యాదయ్య యాదవ్ తెలిపారు. ఈ నెల 4న జాతీయస్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీలలో ప్రశాంతి స్కూల్ కు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థులు తోగరు జస్వంత్ శర్మ అండర్ 12 విభాగంలో గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రం గెలుపొందినట్లు తెలిపారు. ఆరవ తరగతికి చెందిన తోగరు వర్షిణి అండర్ -10 విభాగంలో గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసా పత్రం గెలుపొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ యాదయ్య మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థులు చదువుతూ చదువులతో రాణిస్తూ మార్షల్ ఆర్ట్స్ లో గెలుపొందినందుకు అభినందనలు తెలిపారు

దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కొత్త పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు, రైతు బందు యాసంగి 2023,24, రైతుల నుండి దరఖాస్తుల స్వీకరించనున్నట్లు వ్యవసాయ అధికారులు తెలియజేస్తున్నారు. రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు రైతు బంధు దరఖాస్తు ఫారం, భూమి పాస్ బుక్ జిరాక్స్ లేదా తహసిల్దార్ డిజిటల్ సంతకం అయినా పేపర్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ లను జతచేసి మండలంలోని సంబంధిత రైతు వేదికలో అందజేయలని కోరుతున్నారు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు, ఇప్పటికి పట్టాదారు పాసుపుస్తకాలు పొంది రైతు బంధుకు దరఖాస్తు చేసుకోనని రైతులు, దరఖాస్తు చేసుకోవలని వ్యవసాయ విస్తరణ అధికారులు కోరుతున్నారు .

లోక్‌సభలో జరిగిన దాడిపై ఉన్నత స్థాయిలో విచారణ జరపాలి

డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుగ్గ నవీన్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దేశ రాజధాని ఢిల్లీలో లోక్సభలో జరిగిన దాడిని ఉన్నత స్థాయి అధికారులచే విచారణ జరిపించాలని డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలో బుధవారం ఆయన మాట్లాడుతూ లోక్‌సభలో గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి ఘాటైన వాసన గల పసుపు పచ్చని గ్యాస్ విడుదల చేసి నినాదాలు చేయడాన్నిడీవైఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పార్లమెంటులోనే భద్రత లోపిస్తుంటే సాధారణ ప్రజానీకానికి ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. ఈ దాడిని తీవ్రంగా పరిగణించి రాజకీయాలకు తావులేకుండా ప్రభుత్వం, ప్రతిపక్షం కలిసి కట్టుగా లోపాలను బయటికి తీయాలని సూచించారు. పార్లమెంటు లోకి ప్రవేశించడానికి ఎవరు సహకరించారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

మహిళా సాధికారిత పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-బీబీనగర్



మహిళ సాధికారిత పై మహిళలకు అవగాహనా సదస్సు మండల కేంద్రంలోని అంగన్వాడి(4, 5, 6,)కేంద్రాల వద్ద నిర్వహించారు. సందర్భంగా సాధికారిత బృందం సభ్యులు గర్భిణులకు, బాలింత మహిళలకు, అత్తలకు, అమ్మలకు, మహిళా ప్రాముఖ్యత గురించి వివరంగా తెలియజేశారు. అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ ను 181, 1098 ల గురించి వివరించడం జరిగింది, ఇందులో భాగంగా భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్ర పరిసరాల్లో ఆడబిడ్డ చేత్తో మొక్కను నాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక బృందం సభ్యులు మనిషా, అంగన్వాడి టీచర్లు రజిత, విజయలక్ష్మి, హైమావతి, దివ్య, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, అత్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్లాంకెట్స్ అందజేత

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రంలోని ఎస్సీ వెల్ఫేర్ బాలికల వసతి గృహ విద్యార్థినిలకు హెచ్ డబ్ల్యు ఓ డి రాజాలు భాయి బుధవారం ఉలెన్ బ్లాంకెట్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలి కాలాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రగ్గులను అందజేశామని అన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని మూడోవ వార్డులో బుధవారం, ఇటీవల రుద్ర బోయన వెంకమ్మ మరణించారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి రూ.5వేల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి శిఖ శ్రీనివాస్, గౌటి సదానంద్, సుదగాని కృష్ణ , తుపాకుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాజగోపాల్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- వలిగొండరూరల్

ఇటీవల జరిగిన ఎన్నికలలో మునుగోడు ఎమ్మెల్యేగా గెలుపొందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని వలిగొండ మండల స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, బాథరాజు బాల్ నర్సింహా, బోళ్ల శ్రీనివాస్, బెలిద నాగేశ్వర్ , కంకల కిష్టయ్య, పలుసం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండ సైనిక పాఠశాలలో ప్రవేశాలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

2024 - 25 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక పాఠశాలలో 6 వ తరగతి, 9 వ తరగతులలో ప్రవేశం కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటనను వెలువరించిందని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతిలో బాల బాలికల ప్రవేశం కొరకు 10 నుండి 12 సంవత్సరాల వయసు మార్చ్ 31 , 2024 వరకు ఉండి 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 9వ తరగతిలో బాలబాలికల ప్రవేశం కొరకు 13 నుండి 15 సంవత్సరాల వయసు మార్చి 31, 2024 వరకు ఉండి 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. జనరల్, ఎక్స్ సర్వీస్ మెన్, రక్షణ దళాల్లో పని చేయువారు, ఓబిసి విద్యార్థుల ప్రవేశ పరీక్ష ఫీజు 650 రూపాయలుగా , ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 500 రూపాయలుగా నిర్ణయించారని తెలిపారు. https://exams.nta.ac.in/AISSEEఅనే వెబ్ సైటు ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించాలని, ఆన్లైన్ లో ఈ నెల 16 తారీకు సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, ప్రవేశ పరీక్ష ఆన్లైన్ ఫీజు చెల్లించుటకు చివరి తేదీ 16.12. 2023 రాత్రి 11.50 గంటల వరకు కలదని, ప్రవేశపరీక్ష 21.01.2024, ఆదివారం రోజున ఓఎంఆర్ పద్ధతి ద్వారా నిర్వహించబడుతుందని, మరిన్ని వివరాలకై www.nta.ac.in అనే వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

కొనసాగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-భువనగిరి



గ్రామీణ తపాలా ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్ల కొరకు దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది . ఈ సందర్భంగా బిపిఎం జిల్లా అధ్యక్షులు సత్తయ్య మాట్లాడుతూ రెండవ రోజు సమ్మెలో జిడిఎస్ ఉద్యోగులకు దేశవ్యాప్తంగా 2 లక్షల మంది నేడు సమ్మె బాటలో ఉన్నారని తెలిపారు .న్యాయమైన కోరికలను నెరవేర్చలన్నారు. కమలేష్ చంద్ర కమిటీ సానుకూల సిఫారసును అమలు చేయమని భువనగిరి హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టామని తెలిపారు. భువనగిరి సబ్ డివిజన్ కిద్దన ఉన్న అన్ని పోస్ట్ ఆఫీస్ లు ఈ ధర్నాలో పాల్గొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి బిపిఎం లక్ష్మీ నరసయ్య ,వెంకటయ్య ,మారయ్య, అంజయ్య మురళి, భాస్కర్, సత్తిరెడ్డి, వినయ్, సుకన్య, ఉమారాణి, సునీత, సహారా లతీఫ్ నరసయ్య పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలి

నవతెలంగాణ-దామరచర్ల

కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రహరీ గోడను నిర్మించాలని, సమీపంలోని వైన్‌షాప్‌లను మరో చోటుకి తొలగించాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌కి బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దామరచర్ల మండలంలో నిరుపేద విద్యార్థినూలు సుమారు 350 మంది కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్నట్లు చెప్పారు. కస్తూర్బా గాంధీ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారని చెప్పారు. పేద విద్యార్థుల పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తూ ప్రభుత్వం కాలం గడుపుతుందని అన్నారు. గత కొన్ని నెలల వ్యవధిలో గిరిజన గురుకుల పాఠశాలలో దుండగులు చొరబడి విద్యార్థినులను భయభ్రాంతులకు గురి చేసినట్లు చెప్పారు. అదేవిధంగా కస్తూర్బా గాంధీ పాఠశాల గిరిజన బాలికల గురుకుల పాఠశాల అర కిలోమీటర్ పరిధిలోనే వైన్స్‌షాప్ ఉండడంవల్ల మందుబాబులు విద్యాసంస్థల చుట్టూ రాత్రి వేళల్లో మద్యం తాగుతూ తిరుగుతున్నారన్నారని చెప్పారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు మద్యం షాపులను మరో చోటుకి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కస్తూర్బా గాంధీ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్, ఎస్ఎఫ్ఐ దామరచర్ల వేములపల్లి మండల కార్యదర్శి లు వీరన్న సంపత్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు ఆనంద్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

యాదయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన వరంగంటి యాదయ్య అనారోగ్యంతో హైదరాబాదులోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బుధవారం హాస్పిటల్‌కి వెళ్లి ఆరోగ్యం ఎలా ఉంది అని అడిగి పరామర్శించారు. యాదయ్యకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పులిపలుపుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు వరం గంటి శంకర్ మండల యూత్ యువ నాయకులు దోటి కరుణాకర్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే వీరేశంకు ఘన సన్మానం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వేముల వీరేశంను బుధవారం నియోజకవర్గంలోని పశుసంవర్ధక శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ పెంపకం దారులకు అందుబాటులో ఉండి పశువులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. త్వరలోనే నకిరేకల్ పశు సంవర్ధక శాఖ భవన నిర్మాణానికి తగిన స్థలాన్ని సేకరించి భవన నిర్మాణం చేపడతామన్నారు. సన్మానించిన వారిలో నకిరేకల్, రామన్నపేట అసిస్టెంట్ డైరెక్టర్స్ డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, డాక్టర్ సంజీవరావు, వివిధ మండలాల వి ఏ ఎస్ లు డాక్టర్ రామ్ రెడ్డి, డాక్టర్ నవజీవన్, డాక్టర్ మల్లేష్, డాక్టర్ బీక్యా , డాక్టర్ రవి, డాక్టర్ జోష్నా, డాక్టర్ అమరేందర్, డాక్టర్ వెంకటేష్ ఉన్నారు.

మండలాధ్యక్ష పీఠంపై హస్తం గురి

- మారనున్న మండల పరిషత్ పాలక వర్గం
- ప్రస్తుత ఎంపీపీపై అవిశ్వాస తీర్మానంతో రాజకీయ అనిశ్చితి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ఉమ్మడి మండలంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను తమ ఆధీనంలోకి తీసుకోవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఈ క్రమంలోనే మండలంలో మొన్నటి వరకు ప్రతిపక్షంలో ఉండి తీవ్ర ఇబ్బందులకు గురైన కాంగ్రెస్ నాయకులు. ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం తమదే కావడంతో మండల అధ్యక్ష పీఠాన్ని, ఇతర ముఖ్య పదవులను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు పావులు కదుపుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి మెజారిటీ సభ్యులు ఉన్నప్పటికీ వారిలో ఉన్న అసంతృప్తికి తోడు తాయిలాలు ముట్టజెప్పి తమ వైపుకు తిప్పుకొని అవిశ్వాస పరీక్షలో



నెగ్గాలని చూస్తున్నారు. ఆర్నెల్లల్లో పదవి ముగియనుండగా ఈనెల 11వ తేదీన వైస్ ఎంపీపీతో సహా బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు అసంతృప్త ఎంపీటీసీలతో కలిసి దేవరకొండలోని ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత అధికారిణి సంఘమిత్రకు అవిశ్వాస పత్రాన్ని అందజేయగా, ఈనెల 28వ తేదీ బలపరీక్షకు అనుమతించినట్లు సమాచారం. దీనిపై ప్రస్తుత ఎంపీపీ న్యాయనిపుణుల సలహాలు కోరినట్లు తెలుస్తుంది. మండలంలో ఉన్న మొత్తము 14 ఎంపీటీసీ స్థానాలకు గాను 2019 సంవత్సరంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ పార్టీ బలపరిచిన ఎనిమిది మంది, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగురు గెలుపొందగా మెజార్టీ సభ్యులు ఉన్న గులాబీ పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను కైవసం చేసుకుంది. మండలంలో కీలక పదవులు ఇద్దరు నేతల చేతుల్లోనే ఉండడంతో కింది స్థాయి నేతల్లో అసంతృప్తి ఉన్నప్పటికీ బారాస ప్రభుత్వం ఉన్నదన్న కారణంతో బయటికి చెప్పుకోలేక అదే పార్టీలో ఉన్నారు. ప్రభుత్వం మారడంతో అసంతృప్తిని వ్యక్తపరుస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరి మద్దతు ఇస్తున్నట్ల సమాచారం. వీలైనంత త్వరగా మండలాధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది.



ముఖ్యమంత్రిని సన్మానించిన మండలి చైర్మన్

నవతెలంగాణ-నలగొండ కలెక్టరేట్

తెలంగాణ శాసన మండలి పర్యవేక్షణకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని బుధవారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన ఛాంబర్ లో సన్మానించారు. ముఖ్యమంత్రి కి పుష్ప గుచ్చం అందజేసి, శాలువా కప్పి గుత్తా సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, కొండ సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు పుష్ప గుచ్ఛంలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రస్తుత సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మెస్పీ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ అడప నాగార్జున మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగొండ జిల్లా ఇన్చార్జి బోడ సునీల్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గత ఎన్నికల్లో బిజెపి పార్టీకి తెలంగాణలో ఓటు శాతం పెరగడంలో ఎమ్మార్పీఎస్ పాత్ర ఉందని గుర్తు చేశారు. ఈనెల 15వ తారీఖున అంబేద్కర్ భవన్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి బగరం శ్రీనివాస్ మాదిగ, ఎస్పి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి కొమిరే స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల సన్నీ మాదిగ, ఎం ఎస్ పి దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జిలు గోపాల్ మాదిగ, ఏర్పు వెంకటన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శులు ఏడుకొండలు మాదిగ, రణబీర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి సహదేవుల మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు మాసారం వెంకన్న మాదిగ, ఎం ఎస్ పి నాయకులు దుబ్బ సత్యనారాయణ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

'యాసంగిలో ఆరుతడి పంటలు వేసుకోవాలి'



నవతెలంగాణ-పెద్దవూర

యాసంగిలో వరికి బదులు రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సందీప్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం రైతు వేదికలో యాసంగిలో వరికి బదులు ఇతర పంటలు సాగు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాసంగిలో నీటి కొరత ఉండడం వల్ల వరి పంట సాగు చేస్తే రైతులు ఇబ్బందులు పడతారని తెలిపారు. వరికి బదులుగా పెసర, మినుము, నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలు వేసుకోవాలని సూచించారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో సాగుభూమి ఉన్నందున రైతులు వారి భూములకు అనుగుణంగా నీటి వసతులను బట్టి పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఆరుతడి పంటలు సాగుచేసుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సీతార, తనూజ, రాము, మధుకర్, ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నాగిళ్ల యాదయ్య సేవలు మరువలేనివి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పని చేసిన నాగిళ్ళ యాదయ్య సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో బుధవారం యాదయ్య వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివనేనిగూడెం గ్రామ సర్పంచ్ గా, ప్రజా నాట్య మండలి కళాకారుడిగా, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడిగా నాగిళ్ళ యాదయ్య చేసిన పనులు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, గుడిసె లక్ష్మినారాయణ, ఐతరాజు యాదయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాలమాకుల అర్జున్, చొప్పరి లింగయ్య, పోతులూరి, బొబ్బిలి వెంకట్ రెడ్డి, నాగిళ్ళ కిరణ్, లచ్చయ్య, సుగుణమ్మ, జిట్ట రేణుక తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, శంకర్ డిమాండ్

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలంలో నిరుపేద విద్యార్థినిలు దాదాపు 250 మంది కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు నూతన భవనం పూర్తి కాకపోవడం వల్ల సరిపడా బాత్రూం టాయిలెట్ వాటర్ సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థినిలు అసౌకర్యాలతో చదువుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు సరిపడ గదులు లేకపోవడం వల్ల వర్షాకాలంలో పడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గదులు సరిపోకపోవడం వల్ల వర్షాకాలంలో దోమల కాటుకు గురై విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. రెండు కోట్ల 70 లక్షలతో నిర్మాణానికి ప్రారంభమైన భవనం 80 శాతం పనులు పూర్తి చేసి కాంట్రాక్టర్ వెళ్లిపోవడం జరిగిందన్నారు. కావున జిల్లా విద్యాధికారులు రిటైన్డరు పిలిపించి మిగిలిన పనులు పూర్తి చేసి ప్రహరితో భవనాన్ని పూర్తి చేసి అందించాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థినిలను విద్యార్థినిల తల్లిదండ్రులను ఏకం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్, ఎస్ఎఫ్ఐ దామరచర్ల



వేములపల్లి మండల కార్యదర్శి వీరన్నసంపత్ఎ.స్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మండల పూజ మహోత్సవం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్గొండ పట్టణంలోని కలెక్టరేట్ వద్ద శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం మండల పూజా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండల పూజ మహోత్సవానికి అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పృథ్వీధర్ రెడ్డి, పోలే జయకుమార్, నాగేశ్వరరావు, ఆలయ గురుస్వామి రాంపాటి శ్రీనివాస్, ఆలయ అర్చకులు శ్రవణ్ కుమార్ శర్మ, సురేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తుఫాను నష్టపరిహారం అందించాలి

నవతెలంగాణ-మునుగోడు

2023 డిసెంబర్ 4 నుండి7 వరకు వచ్చిన మిచౌంగ్ తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ అంచనాల ప్రకారం 4.70 లక్షల ఎక రాల్లో రెండోసారి పంటలకు నష్టం వాటిల్లినట్లు నివేదిక ఇచ్చారు. కోతకు వచ్చిన వరి 45 శాతం మాత్రమే కోశారు. మిగిలిన పంట తడిసి ముద్దైంది. పత్తి ఒక విడత తీసినప్పటికీ మెజార్టీ పంట తీయకుండా దెబ్బతిన్నది. ఎకరాకు 3 నుండి 4 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్న నమ్మకం లేదని, మిరప, పంటలు కూడా దెబ్బతిన్నాయని అన్నారు. 1.50 లక్షల మంది రైతులు నష్టపోయారు. 2003 మొదటిసారి వానాకాలం పంటలు వేసిన తరువాత జూలై 23-30 మధ్య పడిన ఆకాల వర్షాలకు 12 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. 49 మంది మరణించారు. రెండుసార్లు వచ్చిన ప్రకృతి వైపరీత్యాల వల్ల రూ.7,500 కోట్ల నష్టం వాటిల్లింది. గత రాష్ట్ర ప్రభుత్వం 2.20 లక్షల ఎక రాలకు, ఎకరాకు రూ.10వేల చొప్పున పరిహారం చెల్లిస్తానని ఆగస్టులో ప్రకటించి అమలు చేయలేదు. పంటల పరిహారం చెల్లించాలని హైకోర్టులో వేసిన కేసులో రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్లు సహాయం పంపిణీ చేస్తానని ప్రకటించింది. 25 వేల మంది వరద బాధితులు సర్వం కోల్పోయి దివాళా తీశారు. చివరికి కేంద్ర 15వ ఆర్థిక సంఘం 2022-23లో రూ.629 కోట్లు, 2023-24లో రూ.660 కోట్లు ప్రకృతి వైపరీత్యాల సహా యం కింద ప్రకటించింది. ఆ నిధులు కూడా నష్టపోయిన రైతు లకు పంపిణీ చేయలేదు. కొనుగోలు కేంద్రాలలో ఐకెపి, మార్కెట్ కమిటీ, మిల్లర్లు కలిసి ఏటా రూ.500 కోట్ల కుంభకోణం సాగించి రైతులను దివాళా తీయిస్తున్నారు.

అమలు కానీ పంటల బీమా పథకం..

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అమలు జరుపుతున్న ఫసల్ బీమా పథకం నుండి రాష్ట్ర ప్రభుత్వం 2000 సంవత్సరంలో ఉపసంహరించుకుంది. తిరిగి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయ లేదు. ఫసల్ బీమా నుండి ఉపసంహరించుకున్న ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి పరిహారాలు చెల్లిస్తున్నాయి. ప్రతి దేశంలో పంటలబీమా పథకం అమలు జరుగుతున్నది. కానీ, తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పంటల బీమా పథకంగానీ, ప్రకృతి వైపరీత్యాల పరిహారం గానీ అందడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మిర్యాల భరత్ , సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు వై శ్రీను , వేముల లింగస్వామి , సాగర్ల మల్లేష్ , వడ్లమూడి హనుమయ్య , కొంక రాజయ్య , పగడాల కాంతయ్య తదితరులు ఉన్నారు.

ముగిసిన ఎంజీయూ అథ్లెటిక్ పోటీలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మాగాంధీ యూనివర్సిటీ (ఎంజీయూ) వేదికగా జరుగుతున్న అథ్లెటిక్ పోటీలు బుధవారం ముగిశాయి. స్త్రీ పురుషులకు మొత్తం 32 అంశాలలో నిర్వహించిన క్రీడ పోటీల్లో ఎంజియూ పరిధిలోని డిగ్రీ, పీజీ కాలేజి విద్యార్థులు పాల్గొన్నారు. హైజంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, 100, 200, 400, 800 మీటర్ల పరుగు, ఇతరత్రా పోటీలు నిర్వహించారు. పురుషుల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ గా ఎస్ ఎల్ ఎన్ ఎస్ భువనగిరి కళాశాల విద్యార్థులు నిలిచారు. మహిళా విభాగంలో ఓవర్ ఆల్ ఛాంపియన్‌గా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఆర్ట్స్ మహిళ డిగ్రీ కళాశాల భువనగిరి విద్యార్థినులు నిలిచారు. గెలుపొందిన క్రీడాకారులకు స్పోర్ట్స్ సెక్రటరీ డా జి ఉపేందర్ రెడ్డి అభినందనలు తెలియజేస్తూ వారికి పథకాలు అందజేశారు.వివిధ క్రీడా అంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులు దేశవ్యాప్తంగా జరగబోవు అంతర విశ్వవిద్యాలయాల పోటీలలో ఎం జి యు కు ప్రాతినిధ్యం వహించనున్నారు.ప్రణాళికాబద్ధంగా , ఓర్పుతో విజయవంతంగా అన్ని క్రీడ అంశాలను నిర్వహించిన స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ మరియు అధ్యాపకులను ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మరియు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా రమావత్ మురళి, డా శ్రీనివాసరెడ్డి, పాండు, వివిధ కళాశాల పీడీలు, నిర్వాహక వాలంటీర్లుగా వ్యవహరించిన బిపిఈడి విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గత హామీలనూ అమలు చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బెరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని కనీస వేతన చట్టాలు సక్రమంగా అమలు చేయాలని, శ్రమ దోపిడీని అరికట్టాలని రాష్ట్ర నూతన ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఆర్టీసీలో మహిళకు ఉచిత బస్సు వల్ల ఆటో డ్రైవర్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటో కార్మికుల కుటుంబాలు ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని కోరారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అధ్యక్షత వహించగా జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎండి. సయ్యద్, కె ఎస్. రెడ్డి, నూనె వెంకటేశ్వర్లు, దోటి వెంకన్న, పానేమ్ వెంకటరావు, దోనకొండ వెంకటేశ్వర్లు, బరిగల వెంకటేష్, విశ్వనాధుల లెనిన్ పాల్గొన్నారు.

పలువురికి ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నోముల గ్రామానికి చెందిన పలువురిని బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సామ రవీందర్ రెడ్డి , కొడదల లింగయ్యలను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరే కంటి ఏసు పాదం, పన్నాల రాఘవరెడ్డి, యాస కరుణాకర్ రెడ్డి, కుంచం సోమయ్య, కందాల వెంకటరెడ్డి, బాధిని వెంకటరమణ గాధగోని కొండయ్య తదితరులు ఉన్నారు.

మృతికి సంతాపం..

మండలంలోని మోదిని గూడెం గ్రామానికి చెందిన గూడూరు శ్రీకాంత్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ పగడాల సైదులు ఉన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు..

మండలంలోని పాలెం గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

తైక్వాండో, కరాటేలో గాంధీజీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చండూరు



ఇటీవల జరిగిన రైఫిల్ షూటింగ్, తైక్వాండో, కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ధ్రువపత్రాలు, మెడల్స్, బహుమతులను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలు గాంధీజీ విద్యార్థులని,. కరాటే ట్రైనర్ శ్రీధర్ సాగర్, తైక్వాండో ట్రైనర్ రమేష్, రైఫిల్ షూటింగ్ ట్రైనర్స్ నాని, అన్వేక్షను అభినందించారు. గత నెల కోదాడలో జరిగిన రెండవ తెలంగాణ స్టేట్ తైక్వాండో ఛాంపియన్షిప్‌లో ఎం.డి. రయాన్ (6వ తరగతి) సిల్వర్ మెడల్ సాధించాడని, మంగళవారం రోజు కోదాడలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైఫిల్స్ షూటింగ్‌లో ఎండి. మెహరీన్ (7వ తరగతి), చెరుకు పూజిత (9వ తరగతి) జిల్లాస్థాయిలో గెలుపొంది, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అదే విధంగా కరాటేలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్స్ చెరిపెల్లి రామయ్య, సత్యనారాయణ మూర్తి, కట్టేకోల వెంకటరావు పాల్గొన్నారు.

ఫాసిస్ట్ విధానాలపై యువత ఉద్యమించాలి

నవతెలంగాణ-నకిరేకల్

హిందుత్వ ముసుగులో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని పివైఎల్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇందూరు సాగర్ కోలా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల సత్యం, గొర్రెపాటి రమేష్, సహాయ కార్యదర్శిలు పర్షిక రవి, బేజాడి కుమార్, కోశాధికారి దారవత్ రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు బివి చారి, చింత నర్సింహారావు, ఆరుమూళ్ల తిరుపతి, ఈ ఆంజనేయులు, కుర్మా మనోహర్, బండమీది నరసయ్య పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ-మునుగోడు

స్థానిక సంస్థలక ఎన్నికల్లో బీసీలకు 23 శాతం నుండి 42 శాతం రేజర్వేషన్లు పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి అని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న 23 శాతం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని బీసీ డిక్లరేషన్ లో



పొందుపరిచిన ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన శుభ సందర్భంగా స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 23 శాతం ఉన్న రిజర్వేషన్లను 42 శాతంకు పెంచి బీసీ లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రిజర్వేషన్లు పెంపు వల్ల మున్సిపాలిటీ ,పంచాయతీలో 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుంది అని అన్నారు. కావున రిజర్వేషన్లపై స్పష్టత లేకుండా ఎన్నికలు నిర్వహించవద్దని ప్రభుత్వాన్ని కోరారు.

వేముల వీరేశంకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశం గెలుపొందిన సందర్భంగా బుధవారం రోజున చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ సర్పంచ్ దేశ బోయిన మల్లమ్మ పాపయ్య నకిరేకల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెలిమినేడు గ్రామంలో జరగవలసిన అభివృద్ధి పనులను వివరించగా సానుకూలంగా స్పందించారని సర్పంచ్ తెలియజేశారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది స్థానిక ఎస్సై సైదా బాబు తెలిపిన వివరాల ప్రకారం. నార్కట్‌పల్లి నుండి అమ్మనబోలుకు ఏపీ 22ఏ 2 7010 నెంబర్ గల ద్విచక్రర వాహనంపై ముగ్గురు వ్యక్తులు వెల్తుండగా, మార్గ మధ్యలో బాజ కుంట గ్రామ సమీపానికి వెళ్ళేసరికి రోడ్డుపై ఉన్న గుంతలో పడి వాహనం వెనుక భాగంలో ఒరిస్సా రాష్ట్రం రాయగడ జిల్లాకు చెందిన సాంసంగ్ సో బర్ (21) అక్కడికక్కడే మృతి చెందగా బైక్ నడుపుతున్న వ్యక్తి మరొకరికి గాయాలైనట్లు పేర్కొన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



మధ్యాహ్నమే ప్రభుత్వ పాఠశాలలకు తాళాలు

- వీధుల్లో ఆట ఆడుతున్న విద్యార్థులు
- అధికారుల పర్యవేక్షణ లోపం
- ఉపాధ్యాయులదే ఇష్టారాజ్యాం
- తప్పుడు ఎన్‌రోల్‌మెంట్ కాలమెల్లదీత
- మిర్జ్ తప్ప మరో మార్గం లేదంటున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలో ఏయే టి కాయేడు ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. అందుకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో



పాటు,ఉపాధ్యాయులు ప్రధాన కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మండలంలోని గిరిజన తండాల్లోని ఉపాధ్యాయులు సరైన సమయం పాలన పాటించకుండా ఇష్టా రాజ్యంగా విధులకు వచ్చి పోతుండడంతో విసుగెత్తిన తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెల బోతున్నాయి. ఉపాధ్యాయులు మాత్రం తమ పోస్టింగులను కాపాడుకునేందుకు తప్పుడు ఎన్‌రోల్‌మెంట్ చూపిస్తూ కాలం వెళ్లదీస్తున్నా పరిస్థితి మండలంలో దాపరించింది. పట్టించుకోవాల్సిన అధికారులు పట్టించుకోని కారణంగా మండలంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పూర్తిస్థాయి ఎంఈఓ లేకపోవడం వల్ల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుధవారం నవ తెలంగాణ మండలంలోని పలు గిరిజన తండాలను పరిశీలించగా ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. ఐదుదోనలతండా ఉపాధ్యాయుడు పాఠశాలకు మధ్యాహ్నం వంటి గంటకే తాళం వేసి వెళ్లిపోయారని పాఠశాల ముందు టైర్లతో ఆడుకుంటున్న విద్యార్థులు తెలిపారు. అక్కడ పనిచేసే ఓ ఉపాధ్యాయుడు టీచర్ మూడు రోజుల నుంచి రావడం లేదని వేరే టీచర్లు వచ్చి మధ్యాహ్నమే వెళుతున్నారని గ్రామస్తులు తెలిపారు.పోర్లగడ్డతండ పాఠశాలలో నలుగురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ఓ ఉపాధ్యాయుడు 13 ఏళ్లుగా ఇక్కడే పనిచేస్తున్నారు.ఈయన వచ్చిన మొదట్లో ఈ పాఠశాలలో 60 నుంచి 70 మంది విద్యార్థులు ఉండేవారు. ప్రస్తుతం ఆ సంఖ్య నాలుగు కు చేరింది. అంటే ఆ ఉపాధ్యాయుని బోధన ఎట్లాంటిదో అర్థం చేసుకోవచ్చు. పిల్లలంతా ఎక్కడికి వెళ్తున్నారని నవతెలంగాణ ప్రశ్నించగా 15 మంది విద్యార్థులు వాయిల్లపెళ్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్తున్నారని,మరో నలుగురు జనగాం లోని ప్రయివేటు పాఠశాలకు వెళ్తున్నారని ఉపాధ్యాయుడు చెప్తున్నారు.డాకుతండాలో ముగ్గురు విద్యార్థులు ఒక టీచర్ ఉన్నారు.మరో టీచర్ సెలవు పై వెళ్లిందట.ఎందుకు ఇంత తక్కువ మంది పిల్లలు ఉన్నారని అడిగితే గట్టుపల్ లోని ప్రయివేటు పాఠశాలకు వెళ్తున్నారని,మరి కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు హైదరాబాదుకు వెళ్లారని ఆ ఉపాధ్యాయురాలు సమాధానం ఇచ్చింది.కోర్రతండాలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ కేవలం 14 మంది విద్యార్థుల పేర్లు నమోదు అయి ఉన్నాయి. తండాలో 14 మంది విద్యార్థులే ఉన్నారా అంటే 50 నుంచి 100 మంది విద్యార్థులు గట్టుప్పల్ లోని ప్రయివేటుపాఠశాలకు వెళ్తున్నారని ఆతండా కు చెందిన వ్యక్తి తెలిపారు.ఎక్కువమంది విద్యార్థుల తల్లిదండ్రులు హైదరాబాదుకు వలస వెళ్లారని ఉపాధ్యాయురాలు చెప్తున్నారు. గిరిజన తండాల్లో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ఉదయం 10 గంటల తర్వాత రావడం మధ్యాహ్నం 3 గంటలకు వెళ్లడం వల్లే ఈ పరిస్థితి దాపరించిన అని గిరిజనుల ఆరోపిస్తున్నారు.తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమీపంలోని ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నట్లు తెలిపారు.ప్రశ్నించే దిక్కు లేక ప్రభుత్వ పంతుల్లు ఇష్టం వచ్చినట్టు వెళ్తున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు.మండలంలో ఒకప్పుడు 60 కి పైగా పాఠశాలలుంటే ప్రస్తుతం సగానికి మూత పడిపోయిన దుస్థితి మనకు కనబడుతుంది.

మండలంలో 37 ప్రాథమిక పాఠశాలలు,3 ప్రాథమికోన్నత పాఠశాలలు,6ఉన్నత పాఠశాలల తోపాటు టీఎస్ఆర్ఎస్,కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉన్నాయి.ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో మొత్తం 1780 మంది విద్యార్థులు ఉన్నారు. ఉన్నత పాఠశాలలో మొత్తం 2192 మంది విద్యార్థులు ఉన్నారు.మండలంలో మరో 10 ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయి. మండలంలో ఉన్న 37 ప్రాథమిక పాఠశాలల్లో నాగంవారి గూడెం,పుర్లకుంట, గాంధీనగర్ తండా,గంగమూల తండా,రాజన్న బావి,కడపగండి తండా,సభావతి తండా,రాచకొండ పాఠశాలలు విద్యార్థులు లేని కారణంగా మూతపడ్డాయి.వచ్చే విద్యా సంవత్సరం నాటికి గిరిజన తండాల్లోని మరో 10 పాఠశాలలో మూతపడే ప్రమాదంలో ఉన్నాయి.నాలుగైదు పాఠశాలలను కలిపి ఒకచోట నడిపిస్తే తప్ప మరో మార్గం లేదని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలి
ఎస్ఎఫ్ఐ నాయకులు అమరేందర్

పేద విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాలలను ఉన్నతాధికారులే రక్షించాలి. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి.పూర్తి కాలం ఎంఈఓ ను నియమించాలి.పర్యవేక్షణ అధికారులను ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించాలి. విద్యార్థుల సంఖ్యను పెంచాలి.



అసెంబ్లీ లో కమ్యూనిస్టుల వాణి వినిపిస్తా

- గత పాలకుల నిధుల కేటాయిపులపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎస్ఎల్ బిసి టనల్ కు నిధులు కేటాయించి పూర్తి చేయాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-నలగొండకలెక్టరేట్

తెలంగాణ రాష్టంలో ప్రజలు కోరుకునే పాలన కోసం కమ్యూనిస్టుల వాణి అసెంబ్లీలో వినిపిస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే గా గెలుపొందిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోనలేని సాంబశివరావు కు నల్లగొండ సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆత్మీయ సన్మానం జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో జరిగిన ఎన్నికలో కెసిఆర్ నియంకుశ పాలన కు చమరంగీత పడిన ప్రజలు స్వేచ్ఛ వాయువు పిలుచుకునే విదంగా సంతోషం తో ఉన్నారన్నారు. అందమైన సచివాలయాన్ని కేసియర్ ముల్లకంచెలతో నిర్బంధం చేస్తే నూతనంగా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇనుప ముల్లకంచెను తొలగించిందని అన్నారు. రాష్టంలో అన్ని వర్గాల ప్రజలు కనబడని నిర్బంధాన్ని ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్ళు, నిధులు నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం గత పదేళ్లలో నిధులను దారి మళ్లింపు చేసిందని వెంటనే నిధుల దారి మళ్లింపు పై సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకొని శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలు అయిన సింగరేణి, విద్యుత్, ఆర్టీసీ సంస్థలను పూర్తిగా నష్టాలలోకి నెట్టి వాటిపై వచ్చిన లాభాలను దారి మళ్ళించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారంటీలతోపాటు ప్రజా సమస్యలు, అభివృద్ధి పై దృష్టి సరించాలని వాటికీ తమ సహకారం ఉంటుంది అన్నారు. నల్లగొండ జిల్లా లో దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న ఎస్ ఎల్ బి సి తనల్ పూర్తి చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. తన సొంత బిడ్డలా చూసుకున్న కమిషన్ల కాలేశ్వరం ప్రాజెక్టుకు ఇచ్చిన ప్రాధాన్యత ఎస్ఎల్‌బిసి టనెల్‌కు ఇవ్వలేదని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ నిధులు కేటాయించిలేదని విమర్శించారు.సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ గత 2005లో వైయస్సార్ హయాంలో శంకుస్థాపన చేసిన ఎస్ఎల్ బిసి టనెల్ 80శాతం పూర్తి చేయడానికి గత కేసియర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జలువివాదం కొనసాగుతుందని తక్షణమే ఎస్ ఎల్ బి సి పూర్తి కోసం ప్రభుత్వం



2000 కోట్లు నిధులు కేటాయించాలని అందుకోసం ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు కృషి చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు ఉజ్జని రత్నాకరావు, మల్లేపల్లి ఆదిరెడ్డి, ఉజ్జుని యాదగిరిరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొలుగూరి నరసింహ, గురిజ రామచంద్రం నల్పరాజు రామలింగయ్య, టి. వెంకటేశ్వర్లు, ఆర్ అంజాచారి, బంటు వెంకటేశ్వర్లు, బి వెంకటరమణ, గిరి రామ, ప్రజాసంఘాలు బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

రమేశ్‌రెడ్డికి మళ్లీ హ్యాండిస్తారా!

- నల్లగొండ ఎంపీగా పోటీ చేస్తానని ప్రకటించిన జానారెడ్డి
- మరి పటేల్ రమేశ్‌రెడ్డి పరిస్థితి ఏంటి..?

నవతెలంగాణ-సూర్యాపేట

ఏఐసీసీ అగ్రనేతల హామీతో అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ ఉపసంహరించుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డికి అధిష్ఠానం మరోసారి హ్యాండ్ ఇవ్వనున్నట్టుగా ప్రచారం జరుగుతోంది. ఇందుకు ప్రధాన కారణం నల్గొండ ఎంపీగా తాను పోటీ చేస్తానని మాజీమంత్రి,సీనియర్ నాయకులు కుందురు జానారెడ్డి చేసిన ప్రకటనతో రమేశ్‌రెడ్డికి టిక్కెట్ విషయంలో సంకట పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది.జానారెడ్డి వ్యాఖ్యలు పార్టీలో గందరగోళానికి తెరలేచింది.కాగా సూర్యాపేట టికెట్ ఆశించి భంగపడ్డ రమేశ్‌రెడ్డికి ఏఐసీసీ అగ్రనేతలు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చి బుజ్జగించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి రోహిత్‌చౌదరి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిలు పటేల్ రమేశ్‌రెడ్డికి నల్లగొండ ఎంపీ స్థానం ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆయన నామినేషన్ ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఇదిగాక ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి కూడా రమేశ్‌రెడ్డికి ఎంపీ స్థానం కేటాయింపుపై తమకు అభ్యంతరం లేదని వారు లిఖిత పూర్వకంగా హామీలు ఇచ్చారు.రాష్ట్ర నాయకత్వం, అధిష్టాన వర్గం సూచనలను గౌరవించి అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్న రమేశ్‌రెడ్డిని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కూడా అభినందించారు. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో దామోదర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. కాగా దామోదర్‌రెడ్డి స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు. రమేశ్‌రెడ్డితో పాటు ఆయన వర్గంలో కొంతమంది ఎన్నికల్లో సహకరించకపోవడంతోనే దామోదర్‌రెడ్డి ఓటమి చెందారని ఆయన వర్గీయులు విమర్శిస్తున్నారు.మరి ఈ నేపథ్యంలో రమేశ్‌రెడ్డి టికెట్ కోసం ఆర్డీఆర్ ప్రయత్నిస్తారా లేదా అనే చర్చ నడుస్తుంది.ఈ క్రమంలోనే జానారెడ్డి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తానని తన మనస్సులోని మాటను ప్రకటించడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.ఇదిలావుండగా 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా రమేశ్‌రెడ్డికి టిక్కెట్ దక్కని విషయం తెలిసిందే.ఆనాడు నల్లగొండ ఎంపీ టిక్కెట్ ఇస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇవ్వడంతో ఆయన నామినేషన్ విరమించుకున్నారు.కాగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ ఎంపీగా పోటీ చేయడంతో రమేశ్‌రెడ్డికి అధిష్ఠానం ఆనాడు మొండి చెయ్యి చూపిన విషయం తెలిసిందే. మళ్ళీ తిరిగి ఇప్పుడు కూడా టికెట్ విషయంలో అన్యాయం జరుగుతుందా అని ఆయన వర్గీయులు ఆందోళన చెందుతున్నట్టు తెలిసింది.కాంగ్రెస్ సముద్రం లాంటిదని ఇందులో ఏదైనా సాధ్యమే అనే నానుడి నెలకొంది. ఈ క్రమంలో రమేష్ రెడ్డి కి హ్యాండ్ ఇస్తారనే చర్చ జిల్లాలో నెలకొంది. ఇదిగాక ఉమ్మడి జిల్లాలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టంతా నల్లగొండ ఎంపీ స్థానంపై పడ్డట్లు తెలుస్తుంది.ఈ క్రమంలోనే జానారెడ్డికి పదవి లేనిదే ఉండలేని పరిస్థితిలో నల్లగొండ ఎంపీస్థానం నుండి పోటీ చేస్తానని ప్రకటించారు. దీంతో రమేశ్‌రెడ్డి హామీకి ఎసరు వచ్చే ప్రమాదం నెలకొందని ఆయన అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.మరి రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే కాబట్టి ఎంపీ టికెట్ విషయంలో అధిష్ఠానం సీనియర్ జానారెడ్డి వైపు మొగ్గు చూపితే మాత్రం రమేశ్‌రెడ్డికి మరోమారు పరాభవం తప్పదు. టికెట్ విషయంలో మున్ముందు ఏం జరగనుందో వేచి చూడాలి. అదేవిధంగా ఇచ్చిన హామీని గట్టు మీద పెడతారా లేక మాటను నిలబెట్టు కుంటారా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తేలనుంది.ఇదిగాక ఇప్పటి వరకు తనకు అండగా ఉన్న టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో ఆయనపైనే రమేశ్‌రెడ్డి గంపెడు ఆశలు పెట్టుకున్నారు.



గుట్టుచప్పుడు కాకుండా రేషన్‌దందా

- నూతన మార్గాలు అన్వేషిస్తున్న రేషన్ దందాదారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గంలో గుట్టుచప్పుడు కాకుండా రేషన్ దందా యథేచ్ఛగా సాగుతుంది. రేషన్‌దందా వ్యాపారం రూపాయికి రూపాయి లాభం రావడంతో అనేకమంది వ్యాపారులు ఈ దందా సాగిస్తున్నారు. వారు అధికారులను పోలీసులను, ప్రభుత్వ అధికారులను మేనేజ్ చేసుకుంటూ గుట్టుచప్పుడు కాకుండా వ్యాపారం సాగిస్తున్నారు ఎవరికి అర్థం కాకుండా ఉండడం కోసం రేషన్ దందాదారులు నూతనమార్గాలు అన్వేషిస్తున్నారు. దీనిలో భాగంగా రేషన్ డీలర్ల వద్ద ఉన్న మిగిలిన రేషన్ బియ్యాన్ని గతంలో టాటాఏసీలలో, ఆటోలలో పంపించే వారు. దీనివల్ల అధికా రులకు పోలీసులకు తలనొప్పిగా మారడంతో కొంతమందితో ద్విచక్ర వాహనాల సహాయంతో ఒకచోట నుండి మరొక చోటకి బదిలీ చేస్తున్నారు. ఒకవేళ ఎవరైనా చూసిన రేషన్ తీసుకుని వెళుతున్నాడు లే అని అనుకుంటారు. అదేవిధంగా ఇళ్లలోని రేషన్ బియ్యం కూడా ఈ విధంగానే తరలిస్తు న్నారు. ఈబియ్యం మొత్తం వ్యాపారి వద్దకు చేర్చి అక్కడనుండి ఆటోలను ఉపయోగిస్తారు. సీట్ల కింద రేషన్ బియ్యం బస్తాలను ఉంచి సీటు మీద ప్యాసింజర్లు లెక్క కొంతమందిని కూర్చోపెట్టుకొని రాష్ట్ర సరిహద్దులను దాటిస్తారు. ఎవరైనా ప్రశ్నించినా, అడిగినా జగ్గయ్యపేటలోని మా చుట్టాలు ఇంటికి రేషన్ బియ్యాన్ని పంపిస్తున్నానని చెబుతారు. గట్టిగా వాదిస్తే వారిపైన ఆటోలోని మహిళలతోనైనా పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టడానికి వెనకాడరు.ఈ రేషన్ దందా వారికి పోలీసులకు మధ్య పరిచయాలు ఉండడంతో వారు చెప్పినట్టుగా పోలీసులు నడుచుకుంటారు.ఈ విధంగా యథేచ్ఛగా నియోజకవర్గంలో రేషన్ బియ్యం రాష్ట్ర సరిహద్దు దాటి షేర్ మహమ్మద్‌పేటకు ఆటోల ద్వారా చేరుతుంది.అక్కడినుండి కాకినాడ కు లారీల ద్వారా చేరుతుంది.అనేకమార్లు కోదాడకు చెందిన లారీలు కాకినాడలో పట్టుబడ్డ సందర్భాలు అనేగా ఉన్నాయి.ఎవరికి తెలియకుండా అర్థం కాకుండా వ్యాపారాన్ని గుట్టుగా సాగిస్తూ వ్యాపారాన్ని మూడుపువ్వులు.. ఆరు కాయలుగా నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారు.అధికారులు ఇప్పటి కైనా స్పందించి రేషన్ బియ్యం దందాకు చెక్ పెట్టాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.


ఫైల్ (ఫొటో)

ప్రభుత్వాలు పరిశోధనలపై దృష్టి సారించాలి

- రచయిత అల్లం రాజయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రభుత్వాలు పరిశోధనలపై దృష్టి సారించి సాంకేతిక అభివృద్ధికి తోడ్పడాలని కవి రచయిత అల్లం రాజయ్య అన్నారు. బుధవారం అల్లం కిరణ్ 16వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక లోటస్ పాఠశాలలో నివాళులర్పించి మాట్లాడారు. అల్లం రాజయ్య మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు నూతన పరిశోధనల కోసం ప్రపంచ దేశాలకు వెళ్లి అగ్రరాజ్య లహంకారానికి బలి అవుతున్నారని అందులో భాగంగానే అల్లం కిరణ్ కూడా బ్రెయిన్ ట్యూమర్ కు సంబంధించిన పరిశోధన కోసం అమెరికా వెళ్లి తుపాకుల తూటాలకు బలి కావడం జరిగిందని అన్నారు. మన దేశం కూడా శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుకు దూసుకుపోవడం జరుగుతుందని మరికొంత పరిశోధనా శాలలను అభివృద్ధి చేసినట్లయితే సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని అన్నారు. వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అల్లం కిరణ్ ఆచరణ సాధించడం కోసం విద్యార్థుల శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం ప్రతి సంవత్సరం అతని పేరు మీదుగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచనలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటో మెడల్ బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వరప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, సమూహ రైటర్స్ పోరం కస్తూరి ప్రభాకర్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, మట్టి మనిషి వేనపల్లి పాండురంగారావు, అల్లం శోభ, జన విజ్ఞాన వేదిక నాయకులు జె కొండల్ రెడ్డి,కందుకూరి సుదర్శన్, ట్రస్మా అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, డాక్టర్ సాహితీ హరికృష్ణ, శర్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



31లోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టర్

ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం డిసెంబర్ 31 లోగా వానాకాలం 2022-23 సీజన్ సి.ఎం.ఆర్ డెలివరీ పూర్తి చేసి ఎఫ్.సి.ఐ కి వెంటనే అప్పగించాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. బుధవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వానాకాలం 2022-23 సీజన్లో 2.98 లక్షల మెట్రిక్ టన్నుల సిఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 2.78లక్షల మెట్రిక్ టన్నుల సిఎంఆర్ (93 శాతం) మిల్లర్‌లు డెలివరీ చేశారని,మిగిలిన 20 వేల మెట్రిక్ టన్నుల సిఎంఆర్ డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వానాకాలం పూర్తి చేసిన మిల్లర్ లు యాసంగి 2022-23 సిఎంఆర్ డెలివరీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. యాసంగి 2022-23 సీజన్ కు సంబంధించి 4.66 లక్షల మెట్రిక్ టన్నుల సిఎంఆర్ కు గాను ఇప్పటి వరకు 1.04 లక్షల మెట్రిక్ టన్నుల సిఎంఆర్ డెలివరీ చేశారని తెలిపారు. ఈ విషయంలో జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లను అప్రమత్తం చేస్తూ పౌరసరఫరాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా రైస్ మిల్లర్ల వారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ల ద్వారా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరావు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పౌర సరఫరాల డిటి.లు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానించిన ఐసీడీఎస్ సిబ్బంది

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి తో సహా సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యేకు బొకే అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాను యాదవ్, సిడిపిఓ ఖాదీజా బేగం, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎం .రేణుక, నేనావత్ రాదా, చిట్టెమ్మ, విజయలక్ష్మి, మేరీ, శాంతి కుమారి, రమణ, అనిత, శోభ తదితరులు పాల్గొన్నారు.

పిట్టల ఇంద్రయ్య మృతి బాధాకరం

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల మాజీ జెడ్పిటిసి పిట్టల ఎట్టయ్య ద్వితీయ కుమారుడు పిట్టల ఇంద్రయ్య మృతి బాధాకరమని,ఉద్యోగ నిర్వహణలో తను ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని సిపిఐ జాతీయ నాయకులు,మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అన్నారు.బుధవారం మర్రిగూడ మండలం కొండూరు గ్రామంలో ఇంద్రయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు,పల్లా నరసింహారెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్, చెల్లం పాండురంగారావు,ఆకుల రఘుమయ్య,బడేటి పెద్దయ్య,అడ్వకేట్ ఆకుల వెంకట్రామ్,ఈద మారయ్య, కొండ్రెడ్డి పాపయ్య,వడ్డేమాన్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధికి సహకరించాలని వినతి

నవతెలంగాణ-నార్కట్పల్లి

మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆ గ్రామ ఉపసర్పంచ్ చిన్నబోయిన నగేష్ యాదవ్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంని కోరారు. బుధవారం ఆగ్రామ పెద్దలతో కలిసి ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ. గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలో గ్రామ పర్యటనకు వస్తానని అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కాసిమల్ల జానమ్మ వృద్ధురాలు అనారోగ్యంతో మరణించింది. ఈ విషయము తెలుసుకున్న పగడాల సైదులు యాదవ్ తాను రాలేకపోవడంతో సింగం నాగేశ్వరరావు, కాసిమల్ల నాగరాజుల ద్వారా అంతిమ దహన సంస్కారాల నిమిత్తం రూ.10 వేలను మృతురాలి కుమారులు కాసిమల్ల నరసింహ, కాశీమల్ల కృష్ణయలకు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో ఏ విధమైన కార్యాలలోనైన తన వంతుగా సహాయం చేస్తూ డడంతో గ్రామ ప్రజలు ఆయన చేస్తున్న సేవలను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాలని పెద్దలు చింతమల్ల వెంకటయ్య, సత్రశాల వెంకటయ్య తదితరులు ఉన్నారు

ముగిసిన కార్తీక మాసం పరిపూర్ణ పూజ మహోత్సవం

నవతెలంగాణ-దేవరకొండ

స్థానిక నందీశ్వర నగర్ శివాలయంలో కార్తీక మాస పరిపూర్ణ పూజ మహోత్సవం బుధవారం ముగింపు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు ఆరువందల మంది మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ వార్డ్ కౌన్సిలర్ వడిత్య దేవేందర్ నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య , కార్యదర్శి కర్నాటి పురుషోత్తం, కోశాధికారి గోవిందు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మణిమాలను కైవసం చేసుకున్న కారింగు వెంకన్న

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కనగల్ మండలం రేగటే గ్రామానికి చెందిన కారింగ్ వెంకన్న బుధవారం జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డులో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని వేలంపాట ద్వారా 15 వేల రూపాయలకు అయ్యప్ప స్వామి మణిమాలను కైవసం చేసుకున్నారు.

విద్యార్థులంతా ఆకాశమే హద్దుగా ఎదగాలి

- రోబో ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది
- నేను ఐఏఎస్, ఐఎఫ్ఎస్‌లో ఆల్ ఇండియా టాపర్ ను
- ఉన్నత ఆశయంతో ముందుకు పోవాలి: కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



విద్యార్థులంతా ఆకాశమే హద్దుగా ఎదగాలని ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని గంధవారి గూడెం రోడ్డులో గల బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై సైన్స్ ఫెయిర్‌ను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రదర్శనలు బాగున్నాయని రోబో ప్రదర్శన తనను ఎంతో ఆకట్టుకుందని పేర్కొన్నారు.గతంలో గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు ఐఏఎస్, ఎంబీబీఎస్, ఐఐటి లలో ర్యాంకులు సాధించారని తెలిపారు. తాను ఐఏఎస్, ఐఎఫ్ఎస్ లో ఆల్ ఇండియా టాపర్ అని తెలిపిన కలెక్టర్ విద్యార్థులంతా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. తాను ఐటిడిఏ లో పనిచేసినప్పుడు గిరిజన బాలిక ఎన్ ఐ టి లో ఫస్ట్ ర్యాంక్ సాధించి అవకాశాలు వెతుక్కుంటూ వెళ్లిందని, బాలుర కంటే బాలికల విజ్ఞానంలో తక్కువేమీ కాదని పది సంవత్సరాల అనంతరం మీలోని ఒకరు నాలాంటి కలెక్టర్ అవుతారని ఇటువంటి వేదికపై కూర్చుంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్సిఓ హెచ్. అరుణకుమారి, ప్రిన్సిపల్ లలిత, వివిధ గురుకుల పాఠశాలల ప్రధానాచార్యులు, రాష్ట్ర గురుకుల అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు తీగల అంజయ్య, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని బండి కన్వెన్షన్ హాల్లో బీఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా కన్నుల పండుగగా నిర్వహించారు. బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా గత నెల రోజులుగా ప్రతి ఏటా నిర్వహించే ఆనవాయితీలో భాగంగా బండి కన్వెన్షన్ హాల్లో మాల ధారణ చేసిన స్వాములకు నిత్యాన్నదానాన్ని ఏర్పాటు చేశారు. కార్తీకమాసం చివరి రోజైన బుధవారం శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో కేరళ సాంప్రదాయ పద్ధతుల్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భజన కార్యక్రమాన్ని అధ్యంతం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ (బత్తుల లక్ష్మారెడ్డి), జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ పట్టణ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించి నెలరోజుల పాటు నిర్వహించిన ఉచిత అన్నదాన వితరణకు స్వస్తి పలికారు. ఈ కార్యక్రమంలో నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, కౌన్సిలర్లు బండి యాదగిరి రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి, మంత్రాల రుణాల్ రెడ్డి, గార్లపాటి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

రూ.15 లక్షల విలువైన ఫర్నిచర్ మాయం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 15 లక్షలకు పైగా విలువైన ఫర్నిచర్ మాయమైందని ఆర్ అండ్ బి డి ఈ సురేందర్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలోని క్యాంపు కార్యాలయాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రూ. 17 లక్షలు కేటాయించి ఫర్నిచర్ కొనుగోలు చేశామని, నేడు కార్యాలయంలో కేవలం రెండు టేబుల్స్, ఒక కాళీ బెడ్ కాట్ మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. మాయమైన ఫర్నిచర్ గురించి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పర్సనల్ సెక్రెటరీ సమాచారం అందించామని, యధావిధిగా ఫర్నిచర్ క్యాంపు కార్యాలయంలో ఉండాలని కోరినట్లు తెలిపారు. లేనిపక్షంలో తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జీడీఎస్ ఉద్యోగులను కేంద్రం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-మునుగోడు

గ్రామాలలో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న జిడిఎస్ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎ ఐ జి ఎస్ యు మండల అధ్యక్షుడు మానుపాటి శ్రీనివాసు డిమాండ్ చేశారు . బుధవారం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం వద్ద రెండో రోజు నిరవధిక సమ్మె ను కొనసాగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిడిఎస్ ఉద్యోగులకు పనికి తగ్గ వేతనం ఇవ్వకపోవడంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారని



మండిపడ్డారు. 12,24,36 సీనియార్టీ ప్రకారం ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా గ్రామాలలో తపాల సేవలు నిలిచిపోవడంతో ఉపాధి కూలీలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంవత్సరాల తరబడి నుండి గ్రామీణ ప్రాంతాలలో ఎట్టి సాకిరి చేస్తున్న జిడిఎస్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉద్ధరిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బి నగేష్, మండల ఉపాధ్యక్షులు జి అరుణ, గౌరవ అధ్యక్షులు ఆర్ యాదగిరి స్వామి, కోశాధికారి జి దుర్గా భవాని, బి యాదయ్య, ఎస్ దివ్య, ఎస్ కే యూసుఫ్, బి అనిత, వి గణేష్, బి లావణ్య ఉన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె



నవతెలంగాణ-చండూరు

తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని గ్రామీణ తపాలా ఉద్యో గుల సంఘం నాయకుడు క్రాంతి అన్నారు. ఏఐజీడీఎస్ఈయూ, ఎన్యూజీడీఎస్ కేంద్ర సంఘాల పిలుపు మేరకు మంగళవారం చండూరు తపాలా కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన కామలేష్ చంద్ర కమిటీ సానుకూల సిఫారసులన్నీటిని 2016 నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు . గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8 గంటల పని,5 లక్షల కవరేజ్ గ్రూప్ ఇన్సూరెన్స్ , ఐదు లక్షల గ్రాట్యుటీ పెంచాలని కోరారు. బిజినెస్ టార్గెట్ల పేరుతో జిడిఎస్ లపై వేధించే పద్ధతులను నిలిపివేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, ఈశ్వరయ్య, హాతిరాం కావ్య, సునీత, సంతోష, క్రాంతి, సైదాబీ, హాతిరాం తరుణ్ పాల్గొన్నారు.